
## 4 లక్షల మంది గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఅర్ఎస్ ప్రభుత్వానిది



16లో.. మంత్రి సత్యవతి రాథోడ్


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 30, అక్టోబర్ 2023 16 పేజీలు




2 లో..

## రాజకీయ పక్షాల వైఖరిని

# విజ్ఞతతో ఆలోచించండి

- 2014కు ముందు తరువాత జరిగిన అభివృద్ధిని పోల్చండి
- ఓటు ప్రాధాన్యతను గుర్తించాలి
- పోరాటాలు, త్యాగాల ఫలితంగానే తెలంగాణ సాధించుకున్నాం
- ఎన్నికల్లో బీసీల చైతన్యం నిరూపించాలి
- తుంగతుర్తి నియోజకవర్గానికి దళితబంధు వర్తింప చేస్తాం
- కోదాడ, తుంగతుర్తి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఆలేరు నియోజకవర్గ సమస్యలు తీరుస్తాం
- ప్రజా ఆశీర్వాద సభల్లో సిఎం కెసిఆర్

### ఆలేరు అంత గులాబీమయం

**సునీత నా బిడ్డ అన్న కేసీఆర్**




**ప్రభాతవార్త సూర్యాపేట,కోదాడ రూరల్ :** ఎన్నికలు రాగానే ఎన్నో రాజకీయ పార్టీలు ప్రజల ముందుకు వస్తాయి. అమలు కాని హామీలను ఇస్తూ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తాయి. పార్టీల పరిపాలన విధానం, చరిత్ర, పార్టీల వైఖరిని విజ్ఞతతో ఆలోచించి ఓటర్లు ఎన్నికల్లో మెలగాలన్నారు. గత పాలకుల అభివృద్ధి తెలంగాణ వచ్చిన తరువాత బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ఒకసారి పోల్చుకుని చూడాలని ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కోదాడ, తిరుమలగిరి, ఆలేరులలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలల్లో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు మించిన ఆయుధం లేదని అదో బ్రహ్మాస్త్రంగా పేర్కొన్నారు. దశాబ్ధ కాలంలో వినూత్న సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి అమలు చేశామన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం అగ్రభాగన నిలిచిదనడంలో సందేహం లేదన్నారు. తలసరి ఆదాయంలో మూడు లక్షల18వేల రూపాయలతో ముందు వరుసలో నిలిచామన్నారు. పారిశ్రామిక ఉత్పత్తులు పెరుగుతున్నందున కోదాడ ప్రాంతంలో ఎగుమతులకై డ్రైపోర్ట్ నిర్మిస్తామన్నారు.

## బుద్ధవనంలో ఘనంగా

# బుద్ధ ధాతువుల ప్రతిష్టాపన



16లో..

**నాగార్జునసాగర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ టూరిజం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనంలో పూజ్యా భిక్షువు డాక్టర్ అజాన్ విసియన్ నేతృత్వంలో బుద్ధుని పరమ పవిత్రమైన దాతువుల ప్రతిష్టాపన ఉత్సవంఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగిందని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు.

## 3500 బిఎస్‌సి

# నర్సింగ్ సీట్లు ఖాళీ



- కఠిన నిబంధనలతో దక్కని సీట్లు
- పక్క రాష్ట్రాల్లో అర్హతల సడలింపు
- విద్యార్థులకు శాపంగా మారిన నిబంధనలు

**ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 102 నర్సింగ్ కళాశాలల బిఎస్‌సి (నర్సింగ్) విద్యను అందిస్తున్నాయి. కాళోజి నారాయణరావు యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ పరిధిలోని కళాశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు 6500 వరకు ఉన్నాయి. ఈ ఏడాది కేవలం 3000 సీట్లు మాత్రమే భర్తీ కాగా మిగిలిన 3500 సీట్లు రెండు సార్లు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించిన తరువాత కూడా ఖాళీగా ఉన్నాయి.

16లో..

## రాజకీయ పక్షాల వైఖరిని విజ్ఞతతో ఆలోచించండి

(మొదటి పేజీ తరువాయి..)

విద్యుత్ వినియోగం కూడా 2200యూనిట్లకు పెరిగిందన్నారు. దళితబంధు, రైతుబంధు, కళ్యాణలక్ష్మి తదితర పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని దళితబంధు తెలంగాణలో అమలు చేశామన్నారు. విద్యుత్ సరఫరాపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలను సిఎం కెసిఆర్ తిప్పికొట్టారు. తెలంగాణలో 24గంటల కరెంట్ ఇస్తుంటే కర్ణాటక రాష్ట్రంలో 5గంటలు కరెంట్ ఇస్తున్నామని ఆరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత దళితబంధు బడ్జెట్‌ను పెంచడంతో పాటు అందరికి అందేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో వలసలను నివారించ గలిగామన్నారు. ప్రస్తుతం పశ్చిమబెంగాల్, ఉత్తర ప్రదేశ్, బీహర్ నుండి ఎంతో మంది కూలీలు పనుల నిమిత్తం తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కోదాడలో బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే రూ.10కోట్లతో బీసీ భవన్ నిర్మాణం చేపడుతామన్నారు. బీసీలంతా ఐక్యంగా పనిచేసి మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గాదరి కిషోర్‌కుమార్ ఎంతో అభివృద్ధి చేశారని ఆయన సేవలను మర్చిపోవద్దన్నారు. ఆయనను గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా దళితబంధు వర్తింపచేసేలా కృషి చేస్తామన్నారు. దేవాదుల నీరు తుంగతుర్తి నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో అందేలా, బస్వాపురం ప్రాజెక్టు నుండి నీరు అందేలా బునాది కాని కాల్వను వెడల్పు చేయించి మోత్కూరు, అడ్డగూడురుకు నీళ్ల వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే తుంగతుర్తి నియోజకవర్గంలో కాళేశ్వరం జలాలతో లక్ష20వేల ఎకరాలకు నీరు అందుతుందన్నారు. చెరువులు జల కళను సంతరించుకున్నాయన్నారు. పోరాటాల గడ్డ తుంగతుర్తి నియోజకవర్గమన్నారు. అందరికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. సుదీర్ఘ పోరాటం, త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఇందులో కాంగ్రెస్ చేసింది ఏమి లేదన్నారు. ఎన్నో ఉద్యమాలు చేపట్టి ఆత్మబలిదానాలు పాల్పడి కేసులు, జైళ్లకు వెళ్లిన సంఘటనలను ముఖ్యమంత్రి కెసిఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ తాము ఏదో తెలంగాణ ఇచ్చామని చెప్పుకుంటున్నారే తప్ప వెనకాల ఎంతమంది త్యాగాల ఫలితం ఉందో తెలుసుకోవాలన్నారు. దంతాలపల్లి రోడ్డు నిర్మాణం పూర్తి చేయించినట్లు పేర్కొన్నారు. 30వేల కోట్లతో ఆల్ట్రా మెగా పవర్‌ప్లాంట్ పాజెక్టును పూర్తి చేసుకుంటున్నామన్నారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చుకోగలిగామన్నారు. ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునిత తనబిడ్డ అని సభ ముఖంగా పేర్కొన్నారు. ఆమె పలు డిమాండ్లను తమ ముందు ఉంచినందున ఆలేరు నియోజకవర్గ సమస్యలన్ని పరిష్కరిస్తామన్నారు. భూగర్భ జలాలను పెంచుకోగలిగామని ఆలేరు నియోజకవర్గంలో తాగు, సాగునీటి సౌకర్యాని ౖ అందుబాటులోకి తెచ్చుకున్నామన్నారు. కరువు ప్రాంతంగా ఉన్న ఆలేరును సస్యశామలం చేసుకున్నామన్నారు. బసా ్వపురం రిజర్వాయర్ నుండి నీటి సరఫరాకు చర్యలు తీసుకోనున్నట్లు కొల్లేటి వాగుపై చెక్‌డ్యాం నిర్మించడంతో పాటు మరికొన్ని చెక్‌డ్యాం నిర్మించుకునేందుకు కృషి చేస్తామన్నారు. సునితను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలను కోరారు. ఆలేరు నియోజకవర్గ ప్రాంతంలో భూమి రేట్లు కూడా పెరిగాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, ఎమె ్మల్సీ రవీందర్‌రావు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు, కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష, బిఆర్ఎస్ నాయకులు సైదిరెడి ్డ, శశిధర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, చెరుకు సుధాకర్, సోమిరెడ్డి, రజాక్, పలువురు ఎంపిపిలు, జడ్పీటిసిలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## 3500 బిఎస్‌సి నర్సింగ్ సీట్లు ఖాళీ

(మొదటి పేజీ తరువాయి..)

మొదటి వెబ్ కౌన్సిలింగ్ అక్టోబర్ 1 నుండి 04 వరకు జరగగా రెండవ కౌన్సిలింగ్ 14 నుండి 17 వరకు నిర్వహించారు.ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ బిఎస్‌సి (నర్సింగ్)అడ్మిషన్స్ కొరకు చివరి తేదీ 31.10.2023 అని సర్కులర్ జారీ చేసింది. అడ్మిషన్స్ యొక్క తేదీలను పొడగించమని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఇంటర్ బైపీసీ కోర్సులో సాధించిన మార్కుల ఆధారంగా కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ బిఎస్‌సి (నర్సింగ్) ప్రవేశాలు నిర్వహిస్తోంది.

ఈ సంవత్సరం కాళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ అడ్మిషన్ ప్రకియను మార్చి కన్వీనర్ కోటా సీట్లకు 63000 వరకు ఎంసెట్ ర్యాంకును మరియు మేనేజ్‌మెంట్ కోటా సీట్లకు ర్యాంకును ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ మార్గదర్శకాల ప్రకారం ప్రవేశపెట్టింది. బిఎస్‌సి (నర్సింగ్) కోర్సును ఎంచుకునే విద్యార్థులు మారుమూల గిరిజన ప్రాంతాలకు చెందినవారని మరియు ఎంసెట్ కోచింగ్‌లో తగిన వనరులు మరియు సమాచారం లేకపోవడం వలన మన రాష్ట్రంలో చాలా మంది విద్యార్థులు పైన ర్యాంకు సాధించలేక ఎంపిక కాలేకపోయారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గడ్, పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర, మరియు అనేక రాష్ట్రాలు అడ్మిషన్ ప్రవేశ అర్హతలను సడలించాయి. ర్యాంక్ ఆధారంగా లేకుండా ఎంసెట్, నీట్ పరీక్షలలో అర్హత సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి బిఎస్‌సి (నర్సింగ్) కోర్సు చేయుటకు అవకాశం కల్పించిన విద్యార్థులకు సహకారం అందించారు. కావున మనరాష్ట్రంలో కూడా బిఎస్‌సి నర్సింగ్ అడ్మిషన్ ప్రమాణాలను సడలించాలని తెలంగాణ ప్రభుత్వంను, మరియు కాళోజి నారాయణ యూనివర్సిటీని మన రాష్ట్రంలోని గిరిజన విద్యార్థులు అభ్యర్థిస్తున్నారు. తమ యొక్క విద్యా సంవత్సరంను రక్షించాలని పేద, గిరిజన విద్యార్థుల భవిశష్యత్ కాపాడాలని ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే న్యాయం చేయాలని కోరుతున్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమి ఖాయం

### సిపిఎం జిల్లా కార్యదర్శి జహాంగీర్

**చౌటుప్పల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అవకాశవాద బిఆర్ఎస్‌ను ఓడించడం కమ్యూనిస్టుల లక్ష్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ అన్నారు. ఆదివారం గోశిక స్వామి అధ్యక్షతన జరిగిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవకాశ వాద రాజకీయాలకు బిఆర్ఎస్ పెట్టింది పేరన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోసారి అధికారంలోకి రావడం కోసం అమలుకు నోచుకోని హామీలను ప్రకటించి పేద, మధ్య తరగతి ప్రజలను మోసం చేయడం కోసం కేసిఆర్ కుట్ర పన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఓడించడం కోసం ప్రతి కార్యకర్త పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బండారు నర్సింహా, ఎండి.పాషా, అవ్వారు రామేశ్వరీ, గడ్డం వెంకటేశం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, దండ అరుణ్‌కుమార్, ఆకుల ధర్మయ్య, గోశిక కరుణాకర్, బొడ్డు అంజిరెడ్డి, ఉష్కాగుల రమేష్, ఎర్ర ఊషయ్య, చికూరి ఈదయ్య, ఎండి.ఖయ్యూం తదితరులున్నారు.

## ఆలేరు అంత గులాబీమయం

**ఆలేరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**

ఆలేరులో కేసీఆర్ సభ విజయవంతం కావడంతో అనుకున్న దానికంటే ఎక్కువ జన సమీకరణ కావడంతో ఇదే జోషులో సునీతను గెలిపించాలని ఆలేరు నియోజకవర్గం గతంలో పోల్చితే ఇప్పుడు సునీత లేకుంటే అభివృద్ధి జరిగేదే కాదని సీఎం కేసీఆర్ అన్నారు. సునీత కోరిన కోరికలు అవేమి పెద్దవి కావు అని వెంటనే అమలు చేస్తానని, ఆలేరు నియోజకవర్గం స్థాయి పట్టణ కేంద్రంలో స్తానిక ఆరుట్ల ప్రగానం ఆదివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి హాజరై మాట్లాడారు. సభ స్థలాన్ని జన సంద్రోహాన్ని చూసి సునీత గెలుపు ఖాయమన్న ముఖ్యమంత్రి యాదాద్రి ఆలయ పునస్ నిర్మాణం అయిన తర్వాత ఆలేరు నియోజకవర్గంలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ రాక ముందు 27000 వేల ఎకరాలు సాగు భూమిని తెలంగాణ వచ్చిన తర్వాత రెండు లక్షల 16 వేల సాగు భూమి చేస్తున్నామని, నీళ్లు, నిదులు, నియామకాల కోసం చేసిన పోరుతో తెలంగాణను సాధించి, ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నామని కేసీఆర్ చెప్పారు. రైతుబంధు, 24 గంటల కరెంట్ కావాలా, వద్దా అంటూ ప్రజలను అడుగుతూ కావాలనే వారు చేతులు లేపాలని సభికుల హర్షద్వానాల మధ్య ప్రశ్నిస్తూనే చేతులు లేపిన వారిని చూసి ఇదే స్ఫూర్తి ఉండాలని, కాంగ్రెస్ చాన్స్ ఇస్తే తెలంగాణ ఆగమవుతుందని, కాంగ్రెస్ పార్టీ ధరణి రద్దు చేస్తామని అంటుందని, ఎంత ప్రమాదమో అని అందరూ ఆలోచన వేయాలని అన్నారు. ధరణి రావడం వల్ల అవినీతి అంతమైందని, దరణి అయితే మళ్లీ కొట్లాటలు తప్పవని అన్నారు. రైతుబంధు కూడా రాదన్నారు. ఆలేరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి సునీతను అధిక మెజారిటీతో గెలిపించి దీవించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి అతని అనుచరులతో సీఎం కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, మాజీ స్పీకర్ మదుసుదనాచారి, జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మోతుపల్లి జ్యోతి ప్రవీన్, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, పోరెడ్డి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేస్, మండల అద్యక్షులు గంగుల శ్రీనివాస్‌యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ కుండే సంపత్, పత్తి వెంకటేష్, యూత్ అద్యక్షులు పూల శ్రవన్, ఐలి కృష్ణ, గ్రామ సర్పంచులు, గ్రామశాఖ అద్యక్షులు యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కేసీఆర్ సభను విజయవంతం చేయండి

### జడ్పిటీసీ ప్రవీణ వెంకట్ రెడ్డి

**చింతపల్లి ప్రభాతవార్త:** ఈ నెల 31వ తేదీన దేవరకొండ నియోజకవర్గంలో జరిగే కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని చింతపల్లి మండల జడ్పిటిసి, నల్గొండ జిల్లా మాత శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పార్టీ కార్యకర్తలకు సూచించారు. సభకు చింతపల్లి మండలం నుండి వేలాదిగా కార్యకర్తలు తరలిరావాలన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేవరకొండ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. నేడు జల కళతో పచ్చని పంట పొలాలతో సస్య శ్యామలంగా ఉందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి చేయడంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ కృషి ఎంతో ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు అందరూ సమిష్టి కృషితో పని చేసి 3వసారి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ను గెలిపించాలని కోరారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలని, ఈనెల రోజులు కష్టపడితే ఐదేళ్లు మనం ఎంతో అభివృద్ధిని చూడొచ్చు అన్నారు.

### మృతుడు ఐలయ్య కుటుంబానికి అండగా నిలిచిన బీర్ల ఫౌండేషన్

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కడకంచి ఐలయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, బూత్ ఇంచార్జీ మురారిశెట్టి మల్లేశం భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సహకారంతో రూ.5వేలను మృతుని కుమారుల చేతులకు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు పంజాల పద్మ నరసయ్య, కోరే మల్లేష్, ఎలిమినేటి మురళీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మండి.. ఓటెయ్యండి.. గెలిపించండి





- మాట తప్పం, మడమ తిప్పం
- అధికారం ఇవ్వండి, హామీలు నెరవేరుస్తాం

గరిడేపల్లి అక్టోబర్ 29 (ప్రభాతవార్త)

కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటెయ్యండి గెలిపించండి, అధికారం ఇవ్వండి ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తాం అని మాజీ పిసిసి అధ్యక్షులు, నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రమైన గరిడేపల్లిలో ఎంపిపి పెండెం సుజాతగౌడ్ నివాసం వద్ద జరిగిన కార్య క్రమంలో ఆదివారంరాత్రి ఆయన మాట్లాడారు. ప్రజల నమ్మకాన్ని కా ంగ్రెస్ పార్టీ ఎపుడు నిలబెట్టుకుంటుందని తెలిపారు. ప్రజల సొమ్మును దోచుకుంటూ దాచుకుంటున్న కెసిఆర్‌ప్రభుత్వాన్ని ప్రజలు వచ్చే ఎన్నికల్లో తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఈ ప్రాంత ప్రజలు బిఆర్ఎస్‌కు చరమ గీతం పాడి కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హుజూర్‌నగర్ నియోజక వర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే సైదిరెడ్డి అరాచక పాలన సాగిస్తూ భూకబ్జాలు చేస్తూ అన్ని వ్యాపార సంస్థల నుండి అందిన కాడికి లంచాలు తీసుకొని ఆగడాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. కేవలం మూడు సంవత్సరాలల్లోనే ఎమ్మెల్యేగా రాష్ట్రంలో ఎవరు చేయనంతగా అవినీతి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలోకి మాజీ జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్ దంపతులు రావడంతో గరిడేపల్లి మండలం మాత్రమే కాకుండా హుజూర్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి బలంచేకూరుతుందని తను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన ఎంపిపి, మాజీ జడ్‌పిటిసితోపాటు పలువురు సర్పంచ్ లు, సింగిల్ విండోడైరెక్టర్లు, ఇతర నాయ కులు, కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వా నిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు రేగులగడ్డ తండా సర్పంచ్ వెంకటేశ్వర్లు నాయక్, గానుకుంట తండా సర్పంచ్ బాబునాయక్, సింగిల్ విండో డైరెక్టర్ జయరాం నాయక్, పాండునాయక్‌తోపాటు పలువురు చేరారు. అంతకుముందు గరిడేపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి పైడిమర్రి రంగనాథ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, మండలకాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, గుండు రామాంజీగౌడ్, కటకం రమేష్, ఎంపిటిసిలు బాల్దూరి సందీప్, పరమేష్‌తోపాటు నాయకులు బచ్చలకూరి కృష్ణ, ప్రసాద్, బండ నర్సిరెడ్డి, ఒరుగంటి వీరస్వామి, మామిడి భాస్కర్, మేకపోతుల నాగయ్య, పెండెం సతీష్, పెండెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల ప్రాజెక్టు నీటిని నియోజకవర్గానికి తీసుకవస్తాం






-తుంగతుర్తి సమరశంఖరామంలో సిఎం కెసిఆర్ వరాలు
-తెలంగాణలో మూడోసారి జరిగే ఎన్నికల్లో పార్టీల వైఖరి, చరిత్రను ఓటర్లు పరిశీలించుకోవాలి
-గతంలో తుంగతుర్తిలో గోదావరి జలాలు రావాలంటే అనే నినాదాలు గోడలపై కనిపించేది
-తుంగతుర్తి పోరాటాల గడ్డ కరువు ప్రాంతంగా మారింది
-నేడు తుంగతుర్తిలో ఒక్క వానపడితే అన్ని చెరువులు జలకళను సంతరించుకున్నాయి

తుంగతుర్తి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):

దేవాదుల ప్రాజెక్టు నీటిని నియోజకవర్గానికి తీసుకవస్తామని సిఎం కెసిఆర్ అన్నారు. తుంగతుర్తి సమరశంఖరామంలో ఆదివారం సిఎం కెసిఆర్ వరాల జల్లు కురిపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో మూడోసారి జరిగే ఎన్నికల్లో పార్టీల వైఖరి, చరిత్రను ఓటర్లు పరిశీలించుకోవాలన్నారు. గతంలో తుంగతుర్తిలో గోదావరి జలాలు రావాలంటే అనే నినాదాలు గోడలపై కనిపించేదని పేర్కొన్నారు.తుంగతుర్తి పోరాటాల గడ్డ కరువు ప్రాంతంగా మారిందన్నారు. కాళేశ్వరంతో గోదావరి జల్లాలను పట్టుబట్టి తెచ్చుకోవడంతో లక్ష20వేల ఎకరాలు సాగులోకి వచ్చాయన్నారు. బునాది కాని కాల్వలను వెడల్పు చేసి బస్వాపురంకు అనుసంధానం చేసి మోత్కూర్, అడ్డగూడూరు మండలాలకు నీరు అందిస్తామన్నారు. దీంతో నియోజకవర్గంలో 2లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. ఎన్నికలు రాగానే వివిధ పార్టీల నాయకులు ప్రజల ముందుకు వస్తారని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వంచించి రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఇవ్వలేదు అన్నారు. కెసిఆర్ సచ్చుడో...తెలంగాణ వచ్చుడో.. అని పోరాడితేనే తెలంగాణ వచ్చిందన్నారు. తుంగతుర్తి నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా గాదరి కిషోర్‌కుమార్ ఎంతో అభివృద్ధి చేశారని ఆయన సేవలను మర్చిపోవద్దన్నారు. ఆయనను గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా దళితబంధు వర్తింపచేసేలా కృషి చేస్తామన్నారు. దేవాదుల నీరు తుంగతుర్తి నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో అందేలా, బస్వాపురం ప్రాజెక్టు నుండి నీరు అందేలా బునాది కాని కాల్వను వెడల్పు చేయించి మోత్కూరు, అడ్డగూడురుకు నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే తుంగతుర్తి నియోజకవర్గంలో కాళేశ్వరం జలాలతో లక్ష20వేల ఎకరాలకు నీరు అందుతుందన్నారు. చెరువులు జల కళను సంతరించుకున్నాయన్నారు. పోరాటాల గడ్డ తుంగతుర్తి నియోజకవర్గమన్నారు. అందరికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. సుదీర్ఘ పోరాటం, త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఇందులో కాంగ్రెస్ చేసింది ఏమి లేదన్నారు. ఎన్నో ఉద్యమాలు చేపట్టి ఆత్మబలిదానాలు పాల్పడి కేసులు, జైళ్లకు వెళ్లిన సంఘటనలను ముఖ్యమంత్రి కెసిఆర్ గుర్తు చేశారు.

## పంజాలను కలిసిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్, అక్టోబర్ 29 (ప్రభాతవార్త)

కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్‌ను ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆదివారం మర్యాద పూర్వకంగా వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల నేపథ్యంలో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు పోట్లోళ్ల శ్యామ్‌గౌడ్ తదితరులున్నారు.



## ఇంటింటి ప్రచారంలో పైళ్ల సతీమణి వనిత

బీబీనగర్, అక్టోబర్ 29 (ప్రభాతవార్త)



బీబీనగర్ మండల కేంద్ర పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనితారెడ్డి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సిఎం కేసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తూ మరోసారి పైళ్లకు అవకాశం కల్పించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, మండల మహిళా అధ్యక్షురాలు పిట్టల శ్యామల శ్రీనివాస్, ఇందిరమ్మ కాలనీ వాసులు పాలకూర గోపాల్, పొట్ట వెంకటేశం, కట్ట రవిభాకర్, లక్ష్మణ్, ఎల్లారెడ్డి, దర్శన్, ఉప్పలయ్య, శ్రీకాంత్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు

బీబీనగర్, అక్టోబర్ 29 (ప్రభాతవార్త)



బీబీనగర్ మండలం బోదుకతండా యువకులు సిఎం కేసిఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్శితులై మండల పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, రైతు బంధు మండల కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డిల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు బానోతు సంతోష్, సాగర్, నరేందర్, నవీన్, రవి, మలు, సందీప్, చరణ్, సుభాష్, సాయికుమార్, గణేష్, సురేష్‌లు తెలిపారు.

## తెలంగాణకు పర్యాయపదం ముఖ్యమంత్రి కేసీఆర్

-మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే, గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే
-యుద్ధానికి బీఆర్ఎస్ సైనికులు సన్నద్ధం అవ్వాలి
-ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అమిత్ రెడ్డి

దేవరకొండ (ప్రభాతవార్త):



తెలంగాణకు పర్యాయపదం ముఖ్యమంత్రి కేసీఆర్ అని దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని 17వ వార్డుకు చెందిన 80 మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో యుద్ధానికి బీఆర్ఎస్ సైనికులు సన్నద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఏకమవుతున్న శత్రువుల నాటకాలకు రాబోయే 31 రోజుల పాటు నిరంతరం ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ సైనికులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. గడగడపకు కాంగ్రెస్ మ్యానిఫెస్టోను చేర్చే బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులదే అన్నారు. దేవరకొండ గడ్డ మీద మరోసారి గులాబీ జెండా ఎగరం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, వైస్ చైర్మన్ రహత్ అలీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, నాయిని సుధీర్ రెడ్డి, గాజుల ఆంజనేయులు, స్థానిక కౌన్సిలర్ చిత్రం శ్రీవాణి ప్రదీప్, చిత్రం ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

-సుమారు 100 కుటుంబాలు పార్టీలోకి చేరిక

-భారీ చేరికలతో మండలంలో జ్యోష్ పెరిగిన కాంగ్రెస్

*అనంతగిరి ప్రభాతవార్త:*

అనంతగిరి మండలం, పాలవరం, పాలవరం ఆవాస గ్రామం రంగయ్యగూడెంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి అధిక సంఖ్యలో సుమారు 100 కుటుంబాలు చేరాయి. ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చంద్రరావు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ఇరువురు మట్లాడుతూ..కోదాడలో గత ఐదేళ్లుగా అవినీతి రాజ్యం ఏలుతుందని, స్థానిక ఎమ్మెల్యే అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కోన్నప్పటికీ మరల టికెట్ ఇచ్చి అవినీతి రాజ్యాన్ని నేలకొల్పేందుకు బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని తప్పనిసరిగా ప్రజలు ఆలోచించి మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి ఓటు వేసి పేదల పక్షాన నిలబడుతున్న కాంగ్రెస్‌ను గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. కోదాడలో ఎగరబోయేది కాంగ్రెస్ జెండానే అని భారీ మెజార్టీతో గెలవబోతుందని వేనేపల్లి చంద్రరావు స్పష్టం చేశారు. వారి వెంట నియోజకవర్గ, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు. పార్టీలో చేరిన వారిలో ముఖ్యులు ఎన్ఆర్ఐ బెల్లంకొండ రవి, మట్టపల్లి లక్ష్మయ్య, మట్టపల్లి నరేష్, మటపల్లి రాదయ్య, రంగయ్యగూడెం గ్రామం నుంచి 10 కుటుంబాలు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.






# అల్పాహారం అమలుకు ముందుకు రాని ఏజెన్సీలు

*నడిగూడెం, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి అల్పాహారం పథకం అమలుకు మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీలు ముందుకు రావడం లేదు. ఈనెల మొదటి వారంలో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించింది. ముందుగా నియోజక వర్గంలోని ఒక్కొక్క పాఠశాలలో పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దసరా సెలవుల అనంతరం ఈనెల 26న పాఠశాలలను పున : ప్రారంభించారు. కాని ఏజెన్సీల సభ్యులు అల్పాహారం అమలు చేసేందుకు ముందుకు రావడం లేదు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం కొనసాగని పరిస్థితి నెలకొంది. పేద విద్యార్థుల ఆకలిమంటను తీర్చేందుకు ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టింది. రోజుకో ఒక రకమైన అల్పాహారాన్ని అందించేలా మెనూను రూపొందించారు. ప్రభుత్వం చెల్లించే బిల్లులు సరిపోవని ఏజెన్సీలు ముందుకు రావడం లేదు. మధ్యాహ్న భోజన పథకం బిల్లులు నెలవారీగా చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. అల్పాహారం బిల్లులు కూడా వస్తాయో రావో అనే సందేహన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చెల్లించే బిల్లుల సరిపోకపోవడంతో నష్ట పోతామనే ఉద్దేశ్యంత అల్పాహారం నిర్వహించేందుకు ఏజెన్సీలు ముందుకు రాకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుంది. పేద విద్యార్థుల ఆకలిమంటలు కూడా తీరని పరిస్థితి నెలకొంది. అధికారులు కూడా అల్పాహార పథక నిర్వహణ ఎజెన్సీల ఇష్టానికే వదిలేశారు. దీంతో పథకం ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది.

# ప్రజలే ప్రాణంగా తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్

*చిలుకూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త ;*



ప్రజలే ప్రాణంగా తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కోదాడ మాజీ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు. మండలంలోని బెతవోలు గ్రామంలో ఆదివారం జరిగిన మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య ఆధ్వర్యంలో వివిద పార్టీలకు చెందిన 200 కుటుంబాలు ఆదివారం పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చెరారు. చేరిన వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, మాజీ ఎంపిపి బజ్జూరి వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు, కార్యదర్శి హననుమంతరాఆవు, నాయకులు యడవెల్లి పుల్లారావు, బాదె ఆంజనేయులు, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభకు భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ కార్యకర్తలు

*అనంతగిరి ప్రభాతవార్త:*

మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలకు చెందిన కార్యకర్తలు కోదాడలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. వసంతపురం గ్రామంలో ఉప సర్పంచ్ నాగారాజు, హనుమంతు వెంకటయ్య ఆధ్వర్యంలో సభకు భారీగా కార్యకర్తలు తరలి వెళ్లారు. రాయల సింగవరం గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ బుర్రపెద్ద వెంకటేశ్వర్లు, కాకాని వెంకటేశ్వర్లు, కొల్లు సుబ్బారావు కంటు శ్రీకాంత్, గురువయ్య, ప్రవీణ్‌ల ఆధ్వర్యంలో సుమారు 800 కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్య యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముఖ్య నాయకులు కార్యకర్తలకు సూచించారు.



# అరెస్టులతో వికలాంగుల ఉద్యమాలు ఆపలేరు

*చిలుకూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త ;*



అక్రమ అరెస్టులతోని వికలాంగుల ఉద ్యమాలు ఆపలేరని తనపై వెయ్యిఅక్రమ కేసులు పెట్టిన అక్రమ నిర్బంధాలు చేసిన తన తృటిలో ప్రాణం ఉన్నంత వరకు వికలాంగుల రాజ్యాధికార సాధనకై పోరాటం కొనసాగిసా ్తనని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ పెర్కొన్నారు. కోదాడలో జరుగు కేసీఆర్ పర్యటన నేపద్యయంలో తెల్లవారుజామున ముందస్తుగా తనను అరెస్టు చేశారని సమాజంలో అణగారిన వర్గమైన వికలాంగుల సమాజం హక్కుల కోసం పోరాడుతున్న తన లాంటిఉద్యమకారులను అరెస్టు చేయడం ప్రజాసా ్వమ్య విరుద్ధమన్నారు. సేవాలాల్ రాష్ట్ర కార్యదర్శి బర్మావత్ సీతారాంసింగ్ స్టేషన్‌లో కలిసి సంఘీబావం తెలిపి రాజేష్ అరెస్టు అప్రజాస్వామికం అని ఖండించారు.

# అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

*అనంతగిరి ప్రభాతవార్త:*



తెలంగాణ శబరిమలగా విరజిల్లుతున్న అనంతగిరి శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48రోజుల పాటు భక్తులకు అందించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం 7వ రోజు నిర్విఘ్నంగా కొనసాగింది. ఆదివారం సుమారుగా 200 మంది అయ్యప్పలు స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, యరసాని రవి, గాదం శ్రీను గురుస్వామి, గరిడేపల్లి ఉపేందర్ గురుస్వామి, పాలిక నరసింహారావు స్వామి, అంకతి శ్రీను గురుస్వామి, నల్లచర్ల గురుస్వామి, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు తదితరలు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు భరోసా కల్పించాలి

*నడిగూడెం, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*



నిరుద్యోగులకు భరోసా కల్పించలేని ప్రభుత్వాలు అవసరం లేదంటూ మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారం నిరుద్యోగులు నిరసన తెలిపారు. విద్యార్థి ఉద్యమ నాయకుడు బెల్లంకొండ నవీన్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య పరిష్కారంలో పాలకులు విఫలమైయ్యారన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు. టిఎస్‌పిఎస్‌సి పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం విఫలమవ్వడంతో నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలో నిరుదో ్యగులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల సంతాపం

*నడిగూడెం అక్టోబర్ 29 ప్రభాతవార్త*

నడిగూడెం సింగిల్ విండో చైర్మన్ పుట్ట రమేష్ తం డ్రి పుట్ట హనుమంతు ఆదివారం మృతి చెందటంతో బిఆర్ఎస్ నాయకులు సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బృందావనపురం గ్రామంలో హనుమంతు పార్థీవదేహంపై పూలమాలలువేసి సంతాపం తెలిపారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఎంపిపి యాతాకుల జ్యోతిమధుబాబు, బిఆర్ఎస్ నాయకులు నర్సిరెడ్డి, చంద్రయ్య, వెంకటనర్సయ ్య తదితరులు హనుమంతు మృతి పట్ల సంతాపం తెలిపారు.

# రమేష్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం

**చిట్యాల రూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** కమ్యూనిస్టు నాయకుడిగా రమేష్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి రమేష్‌రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆయన స్వగృహంలో నిర్వహించిన సంతాప సభకు వారు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమేష్‌రెడ్డి మృతి సిపిఎం పార్టీకి తీరని లోటన్నారు. నీతి, నిజాయితీ విలువలతో కూడిన రాజకీయాలు కమ్యూ నిస్టులకే సాధ్యమని అన్నారు. ఈకార్యక్రమంలో మండలం రూరల్ కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు మెట్టు నర్సింహ, మెట్ట పరమేష్, గోపాల్‌రెడ్డి, సత్తయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ గెలుపుకు సైనికుల్లాగా పనిచేయాలి

## -మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 29 (ప్రభాతవార్త)*

అభివృద్ధిని ఆశీర్వదించడానికే వేలాదిగా ప్రజలు కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలంలోని రాయినిపాలెం, పాములపాడ్ గ్రామాలకు చెందిన దాదాపు 100మంది కుటుంబాలు భాస్కర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పదేళ్ళ తన పదవీకాలంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ప్రజలు తన అభివృద్ధిని గమనించి తిరిగి బిఆర్ఎస్‌ని గెలిపించేందుకు పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో



అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, తుమ్మల ఫణీకుమార్, సర్పంచ్ పోలగాని సౌజన్య, ఎంఎంసి మాజీ డైరెక్టర్ పోలు నాగార్జున, పాములపాడ్ సర్పంచ్ యాతం లక్ష్మీనరేందర్, ఎంపిటిసి కలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ జిల్లా ర్యాలీని విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 29 (ప్రభాతవార్త)*

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు కోసం ఈనెల 30న జరగనున్న ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా సాధనసమితి స్టీరింగ్ కమిటి సభ్యులు, డాక్టర్ జాడి రాజు, మాద్గుల శ్రీనివాస్, రాపోలు పరమేష్, మాలోతు దశరథనాయక్‌లు కోరారు. ఆదివారం స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపులో గల ఎస్‌సి ఉద్యోగుల భవనంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈనెల 31న మిర్యాలగూడ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు హామీ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. జిల్లా ఏర్పాటు ఉద్యమాన్ని గత రెండు సంవత్సరాలుగా శాంతియుతంగా చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల సమయంలో ప్రచారానికి వస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు జిల్లా ఏర్పాటు హామీ ఇవ్వాలని కోరారు. జిల్లా ఏర్పాటు కోసం జరగనున్న ర్యాలీలో అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల



నాయకులు, మహిళలు, విద్యార్థులు, యువజన సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరాజు జయరాజు, దుర్గాప్రసాద్, హ హన్యానాయక్, శంకర్‌నాయక్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# కళ్లకు గంతలు కట్టుకొని బాబు అభిమానుల నిరసన

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 29 (ప్రభాతవార్త)*



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమ కేసులో జైలుకు పంపించి కక్షపూరితంగాజైల్లో నిర్బంధించి న్యాయస్థానాల్లో త్వరగా పరిష్కారం కాకపోవడం, 50 రోజులుగా జైల్లో నిర్బంధించడాన్ని నిరసిస్తూ నిజమే గెలవాలని నినాదంతోనారా లోకేష్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం సాయంత్రం నేరేడుచర్లలో చంద్రబాబు అభిమానులు కళ్లకు గంతలు కట్టుకొని నిజమే గెలవాలని, న్యాయం గెలవాలని చం ద్రబాబును విడుదల చేయాలని నినాదాలు చేస్తూ ప్రధాన కూడలి వద్ద తమ నిరసన తెలిపారు. ఈ కార్య క్రమంలో చంద్రబాబు అభిమానులు నిమ్మగడ్డ అన్నపూర్ణ, చెరుకూరి తిరపతమ్మ, అల్లు రాజేశ్వరి, కనకమేడల రమణమ్మ, సులోచన, పచ్చా రత్తమ్మ, ఎన్.రాధ, పోలవరపు మణి,సిహెచ్.కవిత, కె.నారాయణమ్మ, ఆర్.రమ, వై.జయమ్మ, మన్నెం దివ్య, కుంకు ఆదిలక్ష్మి, కుంకు రత్తమ్మ, నాయకులు పాల్వాయి రమేష్, ఇంజమూరి వెంకటయ్య, సుంకర క్రాంతికుమార్, నిమ్మగడ్డ సుబ్బారావు, ఏనుగంటి పుల్లయ్య, కుంకు మోహన్‌రావు, యరసింగు నారాయణ, సామసైదులు, చింతల నర్సింహారావు, దుర్గారావు, చిట్టిబాబు, సాంబశివరావు, అల్లు నాగభూషణం, మాల్యాద్రి శ్రీనివాస్, ఆదినారాయణ తదితరులు

# మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు

*మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 29 (ప్రభాతవార్త)*



రైలులో అక్రమంగా తరలించేందుకు సిద్ధం చేసిన మద్యం సీసాలను ఆదివారం రైల్వే ఆర్‌పి ఎస్ఐ జి.పి.కెరెడ్డి, పవన్‌కుమార్, ఆర్‌పి ఎస్ఐ సాలకమ్మలు పట్టుకున్నారు. రైల్వే స్టేషన్‌లో చేసిన తనిఖీలో తెలంగాణ నుండి ఏపిలోని మాచర్లకు తరలిస్తుండగా 8 విస్కీపుల్‌బాటిల్స్, 20 బీర్లు పట్టుబడ్డాయి. పట్టుబడిన మద్యాన్ని మిర్యాలగూడ ఎక్సైజ్ ఎస్ఐ డి.రామకృష్ణకు అప్పగించినట్లు తెలిపారు.ఈ తనిఖీల్లో రైల్వే హెడ్‌కానిస్టేబుల్ మౌలాలి, దుర్గయ్య, పి.వెంకన్న, రాంబాబులున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిక

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 29 (ప్రభాతవార్త)*

హుజూర్‌నగర్ మలిదశ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ నాయకులు దేవరం ప్రభాకర్‌రెడ్డి ఆదివారం పట్టణంలోని ఎంపి క్యాంప్ కార్యాలయంలో ఎంపి నల మాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఎంపి ఉత్తమ్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఉత్తమ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో50వేల పైచిలుకు మెజార్టీతో హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కోతి సంపత్‌రెడ్డి, కడియాల రామకృష్ణ, నాయకులు పాల్గొన్నా న్నరు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*వేములపల్లి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):*

ఈనెల 26న వేములపల్లి మండలం శెట్టిపాలెం ఎక్స్‌రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలైన మొల్కపట్నం గ్రామానికి చెందిన నిమ్మల రాంబాబు(32) నల్లగండ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్ఐ దాచేపల్లి విజయ్‌కుమార్ తెలిపారు. మృతుని సోదరి ఎలుగు రమణ ఫిర్యాదు మేరకు కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పేదలకు సేవా చేయడంలో మరింత ముందుంటా

*పెద్దవూర, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):*



పేదలకు సేవా చేయడంలో మరింత ముందుంటానని నాగార్జునసాగర్ యాదవ యువజన సంఘం అధ్యక్షులు జానపాటి సతీష్‌యాదవ్ అన్నారు. ఆదివారం కీర్తిశేషులు జానపాటి కృష్ణయ్యయాదవ్ సౌజన్యంతో తుంగతుర్తి గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి గ్రామంలో అపోలో రీచ్ హాస్పిటల్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఊపిరితిత్తుల ప్రత్యేక వైద్య నిపుణులు డా.అన్న జకోలియా, జనరల్ అండ్ లెప్రొస్కోప్ సర్జన్ డా.మురళీకృష్ణరెడ్డి, బిపి, షుగర్ సమస్యలకు డా. బాల నర్సింహ్మడు, లావణ్య జనరల్ సర్జన్, మార్కెటింగ్ కంట్రోలర్స్ పాండునాయక్, జయలక్ష్మి స్టాఫ్‌నర్స్, గ్రామపెద్దలు జానపాటి సాంబయ్య, పగడాల వెంకటరెడ్డి, జానపాటి ముత్యాలు, జానపాటి కోటేష్, వంశీ, రాము, జూపల్లి మధు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా

*వేములపల్లి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):*



నవంబర్ 30న జరుగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ రూరల్ సిఐ సత్యనారాయణ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ఆదివారం వేములపల్లి మండలంలో సమస్యాత్మక గ్రామాలైన శెట్టిపాలెం, సల్కునూర్, రావులపెంట, ఆమనగల్లు, మాడ్గులపల్లి మండల పరిధిలోని పాములపహాడు గ్రామాల్లో ఐటిబిపి సెక్షన్ ఫోర్స్‌తో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి ఎస్ఐ దాచేపల్లి విజయ్‌కుమార్, ఏఎస్ఐ నరి ంహారావు, హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్‌సింగ్, పిసి సైదులుతో పాటు ఐటిబిపి సెక్షన్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

*మాడ్గులపల్లి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):*

నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మిర్యాలగూడ ఎమె ్మల్యే నల్లమోతు భాస్కర్‌రావు సూచించారు. మాడ్గులపల్లి మండలం పాములపహాడ్ గ్రామానికి చెందిన 50కుటుంబాల ఆదివారం కాంగ్రెస్ పార్టీక రాజీనామా చేసి పాములపహాడ్ గ్రామ పంచాయతీ సర ్పంచ్ యాతం లక్ష్మీనరేందర్‌రెడ్డి, ఎంపిటిసి యాతం కళింగారెడ్డిల ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ చేరిన వారికి ఎమ్మెల్యే భాస్కర్‌రావు గులాబీకండువాలు కపి ్ప పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# బీఆర్ఎస్ పార్టీ ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ

**చింతపల్లి ప్రభాతవార్త:**
చింతపల్లి మండలం కుర్మేడు గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడంతో బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేని కుర్మేడు గ్రామ బీఆర్ఎస్ నాయకులు తప్పతాగి, ధన అహంకార అధికార పార్టీ బలంతో ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయటం సిగ్గు చేటని మాజీ జడ్పిటిసి హరి నాయక్ అన్నారు. కుర్మేడు గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం ఓల ఆయన పాల్గొని, మాట్లాడుతూ.. కుర్మేడు సర్పంచ్ ఒక ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొంది, కుర్మేడు గ్రామ ప్రజల మన్ననను ఎలా పొందరో ఆలోచించాలన్నారు. ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గ్రామ అభివృద్ధికి 40 లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చి, బీఆర్ఎస్‌లోకి ఆయనను ఆహ్వానించి, అభివృద్ధి చేసిన నిధులు కూడా ఆపి ఇబ్బందులకు గురి చేసారన్నారు. శనివారం అధిష్టానం దేవరకొండ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బాలు నాయక్‌కు టికెట్ కేటాయించడంతో స్వచ్ఛందంగా వేలాది మంది కార్యకర్తలు బాలు నాయక్‌కు ర్యాలీగా వెళ్లి స్వాగతం పలకడంతో వారి అభిమానాన్ని చూసి కాంగ్రెస్ పార్టీ చేరారాన్నారు. వచ్చే అసెంబ్లీ



ఎన్నికల్లో ఓటమిని తట్టుకోలేక ఆయనపై, ఆయన అనుచరులపై అనుచిత వాఖ్యాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పే రోజులు ముందు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేయకున్నా, వేరే పార్టీలోకి చేరిన మీకు పింఛన్లు, రైతు బంధు, రైతు భీమా, సిఎం రిలీఫ్ ఫాండ్‌లు రావని ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తూ ఓట్లు అర్జిస్తున్నా రన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగించడం ఖాయమని అన్నారు. ఓటమి తప్పదనే బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తూ కాలయాపనా చేస్తున్నరన్నారు. ఎన్నిక ముందు బీసీ బంధు, దళిత బంధు, గృహ లక్ష్మి, అన్ని సంక్షేమ పథకాలు పెట్టి ప్రజలను ప్రలోభపెట్టిన వారికి ఓటమి తప్పదన్నారు. చింతపల్లి మండలంలో రెండు మూడు రోజుల్లో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని, పార్టీలో ఉన్నప్పుడు వారికి అందించిన సంక్షేమ పథకాలను తిరిగి తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్నా ఆరు గ్యారంటీ పథకాలు తప్పకుండా అందిస్తమాన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బలరీ కృష్ణ, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఉప్పు శేఖర్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, ఉప సర్పంచ్ బుర్రి వెంకటయ్య, వార్డు మెంబర్‌లు చేపూరి వెంకటేష్, కుర్మేటి రామకృష్ణ, అభిలాష్, గజ్జ అనిల్, భాస్కర్, చెన్న కేశవులు, శ్రీను, జాకీర్, బూర్రి యాదయ్య, వీరాటి బ్రహ్మం, ఇస్లావత్ శ్రీను నాయక్, సాయిరామ్, నరేష్, కేతవత్ శ్రీను నాయక్, జటావత్ కిషన్ నాయక్, ఎండి. ఖలీల్, మల్లేష్, ఇబ్రహీం, భాస్కర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ తిప్పర్తి మండల అధ్యక్షుడిగా పల్లపు వెంకన్న

**తిప్పర్తి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**



రాజుపేట గ్రామాని చెందిన పల్లపు వెంకన్నను తిప్పర్తి మండల కిసాన్ సెల్ అధ్యక్షునిగా ,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులుగా ముదిరెడ్డి నర్సిరెడ్డిని నియమించారు. పల్లపు వెంకన్నను కోమటిరెడ్డి వెంకటిరెడ్డి అభినందించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ప్రతిష్టత కొరకు కృషి చేయవలసిందిగా సూచించారు. ఈ సందర్భంగా తన నియామకానికి తోడ్పడిన రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి, తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుదీర్ జిల్లా కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్ని పల్లపు వెంకన్న అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కోమటిరెడ్డి వెంకటిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**-శారదా వినోద్ గౌడ్**

**చింతపల్లి ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో, దేశంలో నిజమైన అభివృద్ధి సాధ్యమని నెల్వలపల్లి ఉప సర్పంచ్, జై గౌడ్ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు పాలగోని శారదా వినోద్ గౌడ్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి బాలు నాయక్ సమక్షంలో నెల్వలపల్లి ఉప సర్పంచ్, జై గౌడ్ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు పాలగోని శారదా వినోద్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారికి పార్టీ కండువాని కప్పి బాలు నాయక్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శారదా వినోద్ గౌడ్ మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ ప్రజల ఆదరణ, అభిమానాలతో నెల్వలపల్లి గ్రామ ఉపసర్పంచిగా కొనసాగనన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే తనకు, తగిన గౌరవం ఇవ్వకపోవడంతో నిరాశ చెంది, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ, స్నేహితులు, సన్నిహితుల కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుల పిలుపు మేరకు నా సేవలు కాంగ్రెస్ పార్టీకి చాలా అవసరమని కోరగా రాజకీయ రంగప్రవేశం చెయ్యడానికి సిద్ధమాయానన్నారు. దేవరకొండ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. చింతపల్లి మండలంలో యువ నాయకుడిగా, వ్యాపార వేత్తగా,



జై గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షుడుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన నేనునన్నట్టు ముందుడే వ్యక్తి, మండలంలో అత్యధిక ఓటు బ్యాంకింగ్ గల వ్యక్తి కాంగ్రెస్‌లో చేరడంతో బీఆర్ఎస్‌కు చింతపల్లి మండలంలో పెద్ద దెబ్బే అని రాజకీయ విశ్లేషకులు, ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, దొంతం సంజీవ రెడ్డి, ఎరుకల వెంకటయ్య గౌడ్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, గోవింద్ రవి, గజ్జల మల్లారెడ్డి, బోడ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసల పర్వం

**చింతపల్లి ప్రభాతవార్త:**



చింతపల్లి మండలంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతుంది. దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అధిష్టానం నేనావత్ బాలు నాయక్‌కు టికెట్ కేటాయించడంతో బీఆర్ఎస్ పార్టీ అసమ్మతి నేతలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. అధికార పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున వలసల పర్వం ఉంటుందని వినికిడి, అదేవిధంగా మండలంలోని టీడీపీ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద మైనట్లు తెలుస్తుంది. మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో చింతపల్లిలో భారీ సభ ఏర్పాటు చేసి బాలు నాయక్ సమక్షంలో పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కుర్మేడు, మదనపురం, నెల్వలపల్లి, నసర్ల పల్లి, మాల్(గోడకొండ్ల), పోలేపల్లి, సాయి రెడ్డి గూడెం, కృష్ణరాంపల్లి, వర్కలా, మల్లారెడ్డి పల్లి, గ్రామాల నుండి బీఆర్ఎస్, బీజేపీ పార్టీ నేతలు కాంగ్రెస్‌లోకి రానున్నట్లు సమాచారం. చింతపల్లి మండలం, దేవుల తండా, ధైర్య పూరి తాండ, బద్దవారి గూడెం గ్రామపంచాయతీలా నుండి వంద కుటుంబాలు మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాను కప్పి బాలు నాయక్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ భవానీ పవన్ కుమార్, అంగిరేకుల గోవర్ధన్, ఎరుకల వెంకటయ్య గౌడ్, శతజ్ఞ రాజు, కదారి కొండల్, కదారి యాదయ్య, వంకునవత్ సురేష్ నాయక్, హన్ము నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సందే అండవయ్య మృతి బాధాకరం

**-కాయితీ జితేందర్ రెడ్డి**

**చింతపల్లి ప్రభాతవార్త:**
సందే అడవయ్య మృతి బాధాకరం ని తీదేడు సర్పంచ్ కాయితీ జితేందర్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన సందే అడవయ్య ఆదివారం అకాల మరణం చెందడంతో ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కా రాలకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు సందే లక్ష్మయ్య, చింతకుంట్ల మమతరాకేష్, బాలాగోని శ్రీను, వీరమళ్ళ యాదయ్య, కాటేపాక వెంకటయ్య, పల్లెటి నర్సింహా, సాయిలు, సందే పెద్ద వెంకటయ్య, సందే నగేష్, భిక్షపతి, గంటెల చిన్న లక్ష్మయ్య, శ్రీశైలం, గోసింగి శివ, సందే వెంకటయ్య, సాయి, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ఆధార్ నమోదు కేంద్రంలో దోపిడీని అరికట్టాలి - మేడి హరికృష్ణ

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త**
నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ ఆఫీస్ ఆవరణలో ఉన్నటువంటి ఆధార్ నమోదు కేంద్రంలో జరుగుతున్న దోపిడికి అడ్డు అదుపు లేకుండా పోయిందని యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ ఆరోపించారు. ప్రభుత్వ సంబంధ వ్యవహారాలని ఆధార్ నమోదు కేంద్రాలకు అప్పగించడం నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆయా కేంద్రాల్లో



అందిస్తున్న సేవలకు రుసుము ఎంత చెల్లించాలని బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ అది ఎక్కడ అమలు కావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అవసరాన్ని బట్టి ఎక్కువ వసూలు చేస్తున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆధార్ నమోదు కేంద్రాల్లో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని ఆయన కోరారు.

# బూత్ కమిటీల ఏర్పాటు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త*

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతీ ఒక్కరూ కృషి చేసి తెలంగాణలో కాంగ్రెకస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు సహకరించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. ఆదివారం మడంలంలోని ఎనుగులదొరి, కొండపాకగూడెం, గోపలాయిపల్లి మరియు అమ్మనబోలు గ్రామాలలో బూత్ కమిటీలను ఏర్పాటు చేసే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, అమ్మనబోలు ఎంపిటిసి కొంపల్లి సైదులు, కొండపాకోనిగూడెం సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్, అమ్మనబోలు మాజి సర్పంచ్ పైళ్ళ మధుసూధన్ రెడ్డి, మాజి ఎంపిటిసి ఐతరాజు యాదయ్య, మాజి వైస్ ఎంపిపి సిగవిష్ణు, యానాల రాంరెడ్డి, ఏనుగుల దొరి ఉపసర్పంచ్ పాటి అచ్చిరెడ్డి, మాజి సర్పంచ్ కావటి యాదయ్య, గోపలాయిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బెల్లి గణేష్, దార యాదయ్య, కృష్ణారెడ్డి, తిరుగుడు యాదయ్య, దేశగాని వెంకన్న, అమ్మనబోలు గ్రామ





శాఖ అధ్యక్షుడు కావటి పరశురాములు, ఏనుగులదోరి గ్రామ శాఖ అధ్యక్షుడు పులిజాల నర్సింగ్ రావు, కొండపాకోనిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు జీడిమెట్ల చలపతి రెడ్డి, ఏనుగుల దోరి ఉపాధ్యక్షుడు పన్నాల దయాకర్ రెడ్డి, యాదిరెడ్డి, లచ్చిరెడ్డి, వల్కి శంకర్, దాసరి శివరాజ్, రాపోలు వెంకన్న, ఎండి ఇస్మాయిల్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు శ్రీపతి గణేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పులిజాల రవికుమార్, బొంప్పని జాని, మాదగోని గోపాల్, మేడి నవీన్ కుమార్, అంతటి స్వామి, బింగి సాయిరాం మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు యువతరానికి స్ఫూర్తిగా నిలవాలి

## విశ్రాంత బ్యాంకు మేనేజర్ నర్రా జనార్ధన్‌రెడ్డి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:*

ఉద్యోగులు గ్రామాన్ని చైతన్యవంతం చేయడంతో పాటు యువతరానికి స్ఫూర్తిగా నిలవాలని విశ్రాంత బ్యాంకు మేనేజర్ నర్రా జనార్ధన్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం ఎల్బీ నగర్‌లోని అమ్మదయ కాలనీ కమ్యూనిటీ హాలులో ఆ సంఘం అధ్యక్షులు నర్రా శేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గ్రామం, సమాజం పట్ల ఉద్యోగులు బాధ్యతాయుతంగా ఉండాలన్నారు.

**వట్టిమర్తి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక :** మండలంలోని వట్టిమర్తి గ్రామ ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షులుగా నర్రా లవేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బూరుగు రమేష్, ఉపాధ్యక్షులుగా మేడి రమేష్, బాస్కర్‌రెడ్డి కోశాధికారిగా మునుగోటి స్వామి, సహాయ కార్యదర్శిగా అమరవాది గోపాల్, పులిపెల్లి గోపాల్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ





కార్యక్రమంలో ఏదుళ్ళ అంజిరెడ్డి, దూదిగామ స్వామి, కొంపల్లి, అజయ్ కుమార్, సాగర్ల సత్తయ్య, రావిరాల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేముల వీరేశంను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:*



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరించి నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని డిసిసి ఉపాధ్యక్షులు కందిమళ్ళ శివపాల్‌రెడ్డి, ఏఎంసి చైర్మన్ కాటం వెంకటేశం, ఆపార్టీ పెద్దకాపర్తి గ్రామశాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తిలో ఆదివారం ఆపార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి ప్రచారం చేపట్టి పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్క శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామశాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

*కేతేపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారిలో 8వ వార్డు మెంబర్ మునిగా లింగయ్య, మాజీ సర్పంచ్ కంచగుట్ల మల్లేష్, మాజీ వార్డు మెంబర్ మునిగ లింగమూర్తి, బిఆర్ఎస్ నాయకులు మునిగ గంగయ్య, బిఆర్ఎస్ మాజీ ఉపాధ్యక్షులు చందుపట్ల వెంకన్న, బిసి యువజన విభాగం జిల్లా కార్యదర్శి ఇదిగాని కుమార్ కార్మిక శాఖ మహేష్, సైదులు, గణేష్, వినోద్, నాగయ్య, మహేష్, జోజి, గోవర్ధన్ రెడ్డి వెంకన్న, నాని, అంజయ్య, మాధవ రెడ్డి, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఆర్ఎస్పీతోనే నిజమైన అభివృద్ధి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త*

సమాజానికి మంచి చేయాలని, నాయకుల మోసాలనను ఎండగట్టాలనే ఉద్దేశ్యంతో ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసి ప్రజాసేవకు అంకితమైన ఆర్ఎస్పీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని అందుకే ప్రజలు ఆయనకు మద్దతుగా బిఎస్పీని ఆదరించి ఆశీర్వదించాలని బిఎస్పీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని పోతినేనిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలతో మాట్లాడి తమ పార్టీ మద్దతు నివ్వాలని కోరారు. ఆమె వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొగన్నారు.






# ఎన్నికల కోడ్ దాటితే కఠిన చర్యలు

*చిట్యాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త:*



ఎన్నికల కోడ్‌ను దాటితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ మహేష్ రవి, నవీన్ బాబులు తెలిపారు. ఆదివారం చిట్యాల పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఎవరు రెచ్చగొట్టె పనులు, హింసాత్మక ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

*చిట్యాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త:*



మున్సిపాలిటీలోని 4వ వార్డుకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేనిర వారిలో రావుల సుధాకర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్‌కె షరీఫ్, ఎస్‌కె ఇస్మాయిల్, ఎండి అబ్దుల్,కరె శంకర్, బర్మ శ్రీను, లవత్ కృష్ణ, బాణావత్ సురేష్, కాంతి జనార్ధన్, గడ్డం శ్రీను తదితరులు ఉన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

*చిట్యాల రూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:*



శాసనసభ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నార్కట్‌పల్లి సిఐ మహేష్, చిట్యాల ఎస్ఐ 2 నవీన్‌కుమార్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఆదివారం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, ఏపూర్, వెలిమినేడు గ్రామాల్లో కేంద్ర సాయుదబలగాల ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు తమవంతు సహకారం అందించాలన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో అసత్య ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. ఏవైనా సంఘటనలు జరిగితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## దేశానికే అదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌దే

### ఈనెల 31న జరిగే కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

### అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బిఆర్ఎస్‌ను గెలిపించాలి

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు



**మిర్యాలగూడ క్రైం, ప్రభాతవార్త**

అభివృద్ధి సంక్షేమంలో దేశానికి తెలంగాణను అదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కిందని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. అదివారం పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ఈనెల 31న పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు మైదానంలో మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించే ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా అశీర్వాద బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి చేయడంలో దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో కెసిఆర్ ముందున్నారన్నారు. ముఖ్యంగా రైతుబాంధువుడిగా రైతుల కోసం 24గంటలు విద్యుత్ అందించిన ఘనత అయనదేనన్నారు. దేశానికి అన్నం పెట్టే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాన్నిదేనన్నారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ తెలంగాణలో మాయ మాటలతో ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తుందన్నారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. కెసిఆర్ భీమా రైతులకు ధీమాగా మారిందని, రైతులకు రైతుబంధును 16వేలు అందించేందుకు, మహిళలకు గ్యాస్ సిలిండర్‌ను రూ.400లకే అందించేందుకు, అరోగ్యశ్రీ ద్వారా 15లక్షల వరకు పెదవారికి ఉచిత వైద్యం కల్పించేందుకు నూతనంగా మ్యానిఫెస్టో విడుదల చేశారని తెలిపారు. 2014 నుండి 2023 వరకు మిర్యాలగూడ నియోజకవర్గంలో 2959 కోట్ల 74లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. దాదాపు 6 కోట్ల రూపాయలతో కెసిఆర్ కళాభారతి, 132 కోట్లతో రోడ్డు వెడల్పు, పట్టణ సుందరీకరణ పనులు జరుగుతుందన్నాయన్నారు. అరు కోట్ల రూపాయలతో హైద్రాబాద్ జూబ్లీహిల్స్‌లో ఉన్న విధంగా మిర్యాలగూడలో వైకుంఠధామాన్ని నిర్మించడం జరిగిందన్నారు. జనరల్ అసుపత్రిని 300 పడకల అసుపత్రిగా మార్చుతామమని, మెడికల్ కళాశాల, వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ఖచ్చితంగా ప్రయత్నం చేస్తానన్నారు. ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కొందరు నాయకులు మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని, సొంతవార్డులో అభివృద్ధి చేయని వారు నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. టికెట్ కోసం గాంధీభవన్లో కుమ్ములాడుకునే కాంగ్రెస్ నాయకులు ప్రజలను ఏం ఉద్ధరిస్తారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి, ఎఎంసి వైస్‌చైర్మన్ వీరకోటిరెడ్డి, జిల్లా పరిషత్ కో-అప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, పాలుట్ల బాబయ్య, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఎబిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఅర్ఎస్ నాయకులు చిర్ర మల్లయ్యయాదవ్, హతీరాం, అన్నభీమోజు నాగార్జునాచారి తదితరులు పాల్గొన్నారు.

---

## మచ్చలేని రాజకీయ జీవితం ఆశీర్వదించి గెలిపించండి

### ఎన్నికల నోటిఫికేషన్‌లోపే పథకాల నిధులు విడుదల చేయండి

### ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త**

ఆరు పరా ్యయాలుగా ప్రజాప్రతినిధిగా ఎని ్నకై మచ్చలేని రాజకీయ జీవితం గడిపానని రానున్న ఎన్నికల్లో హుజూర్‌నగర్ శాసనసభ్యుడిగా మరోసారి గెలి

పించాలని నల్లగొండ పార్లమెంట్ సభ ్యలు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం సాయంత్రం నేరేడుచర్ల మండలంలోని చిల్లే పల్లి, ఫత్తేపురం, నేరేడుచర్ల పట్టణానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రజలే నా కుటుంబసభ్యులు, ప్రజలకే నా జీవితం అంకితం అని ఈ ప్రాంతంలో వెలుగులు నింపడానికి తనను గెలిపించాలని పిలుపునిచ్చారు. రైతుబంధు, దళితబంధు, గృహలక్షి తదితర పథకాలకు సంబంధించిన నిధులు నవంబర్ 3లోగా విడుదల చేయాలని కోరారు. కానీ దానిని అధికార పార్టీ నేతలు దారుణమైన అబద్ధాలతో తనపై ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంసాధించి రానున్న రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా ఎన్నిక అవుతారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరానికి రూ.15వేలు, ఇండ్లులేని ప్రతి ఒక ్కరికి 100 గజాల ఇంటిస్థలంతోపాటు రూ.5లక్షలు, వ్యవసాయకూలీలకు రూ.12 వేలు, వరి పంట కి ్వంటాకు రూ.500 బోనస్, అర్హులైన ప్రతి మహిళకు రూ.2500ల పెన్షన్, రూ.500లకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం, 2200 యూనిట్లలోపు విద్యుత్ ఉచితం తదితర పథకాలన్నీ తప్పనిసరిగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. గత ఉప ఎన్నికల్లో శాసనసభ ్యడిగా ఎన్నికైన శానంపూడి సైదిరెడ్డి 4 సంవత్సరాల్లో ఈ ప్రాంత ప్రజలకు నరకమైన పాలన చూపించారన్నారు. దళితులకు, గిరిజనులకు భూపంపిణీ జరగలేదు కానీ ఎమ్మెల్యే మాత్రం 300 ఎకరాలు కబ్జా చేశారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్ కాం ట్రాక్టర్‌తో కమీషన్లతో సంపాదించిన డబ్బుతో ఎన్నికల్లో గెలుపొందడానికి ప్రయత్నం చేస్తాడని డబ్బులు తీసుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు బచ ్చలకూరి ప్రకాష్, రణపంగ నాగయ్య, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, ఎంపిపి భూక్య గోపాల్, సర్పంచ్ మాలోతు మోతీలాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, సర్పంచ్ కొడిద మనోజ్, నాయకులు కట్ట కృష్ణారావు, సప్పిడి నాగిరెడ్డి, ఎలంచెరువు రవీందర్‌రెడ్డి, ఎరగాని నాగన్న, పాండునాయక్, చింతమళ్ల సైదులు, గజ్జల కోటేశ్వరరావు, కొడాలి భాస్కర్‌రావు, కిరణ్, వల్లంశెట్ల కృష్ణయ ్య, గుంటూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.





---

## కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ముందస్తు అరెస్టు

**మోటకొండూర్ ప్రభాతవార్త:**

ఆలరులో నిర్వహించే కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ దృష్ట్యా మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షరాలు బోయిని, ఝాన్సీని స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బోయిని ఝాన్సీ గతంలో మోటకొండూర్ మండలం నుండి ఇక్కుర్తి గ్రమాన్ని ఆలేరు మండలంలో కలపాలని ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా నిరసన తెలిపారు. ఆదివారం జరిగే సిఎం సభకు ఆటంకం కలిగించకూడదని ముందస్తు ఆరెస్టు చేశారు.



---

## ప్రజల్లో ఎన్నికలపట్ల ఆత్మవిశ్వాసం కలిగేలా సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్



**చందంపేట, 29అక్టోబర్, ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ,ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ కవాతు నిర్వహించడం జరిగిందని చందంపేట ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు. ఆదివారం చందంపేట పోలీస్‌శాఖవారు కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ కవాతు చిత్రియాల, గాగిళపురం ,చందంపేట, ముడుదండ్ల, పొల్యానాయక్‌తండా గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎలాంటి భయాంధోళనలకు తావు లేకుండా చేయడంలో భాగంగా కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భరోసా, భద్రత కల్పించడానికి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి మండలంలో అన్ని గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీస్ సిబ్బందితోపాటు కేంద్ర సాయుధ బలగాలు కలిసి విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు. బందోబస్తు మాత్రమే కాకుండా డబ్బు మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్‌పోస్టులలో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

---

## నన్ను గెలిపిస్తే భువనగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి



**భువనగిరి ప్రభాతవార్త:**

తనను ఎమ్మెల్యేగా గెలిపించినట్లయితే భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి ప్రజలకు హామీ ఇస్తున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా భువనగిరి మండలంఓల తుక్కాపూర్ మన్యవర్ పంపు తదితర గ్రామాలలో ఆయన ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుసుకుని కమలం పువ్వుకు ఓటు వేయాలని అభ్యర్ధించారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం భువనగిరి పట్టణంలో ఐటీ పరిశ్రమలు నెలకొల్పి 3వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు మూసీ నది ప్రక్షాళన చేసి కాలుష్యం తగ్గిస్తానని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, దాని ద్వారా అన్ని రంగాలలో తెలంగాణ అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. అన్నయగారు పంపు గ్రామానికి చెందిన యువకులు గూడూరు నారాయణరెడ్డి నాయకత్వంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి నారాయణరెడ్డి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు నల్ల మాస శేఖర్ గౌడ్, బూత్ అధ్యక్షుడు నరేష్, రత్నపురం శ్రీకాంత్, మాజీ సర్పంచ్ కంఠం వెంకట్‌రావు, శుభా రమేష్, భాస్కర్, శంకర్, శివ రామ్, అనిల్, దుర్గ ప్రసాద్, మధు, రాజు, మోహన్, శివాజీ, కిషక్షర్, కోటేష్, నవీన్, దినేష్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ కుటుంబ పాలన అంతం చేయడమే లక్ష్యం : కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**చౌటుప్పల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**
కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ నాయకత్వంలోకి బిఆర్ఎస్ కుటుంబ పాలన అంతం చేయడమే లక్ష్యంగా తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ మునుగోడు అసెంబ్లీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరి మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా ఖరారు అయిన తర్వాత తొలి సారి తన ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని దండుమల్కాపురంలోని శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన ఎన్నికల ప్రచార రథానికి పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో కాంగ్రెస్‌కు చెందిన 12 మంది ఎమ్మెల్యేలను బిఆర్ఎస్‌లో చేరుకుని అసెంబ్లీలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు లేకుండా సిఎం కేసిఆర్ కుట్ర పన్నారని, ఆ రోజే కేసిఆర్ కుటుంబ పాలనను అంతం చేయడం కోసం తన పోరాటం ప్రారంభించానన్నారు. గత ఉప ఎన్నికల్లో బిజెపితో కేసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆ పార్టీలోకి వెళ్లానని, బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటనే భావన నేడు ప్రజల్లో ఉందన్నారు. కేసిఆర్ గద్దె దించడం కాంగ్రెస్‌తోనే సాధ్యమౌతుందని అభిమానులు, ఈ ప్రాంత కార్యకర్తలు, ప్రజలు కోరడంతో వారి కోరిక మేరకు తాను నేడు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానన్నారు. తెలంగాణ సమాజం మొత్తం కాంగ్రెస్ వైపు చూస్తుందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం పాటుపడి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీరుకుంటామన్నారు. కేసిఆర్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ఈ ప్రాంత ప్రజలు ఉన్నారని, ఈ ప్రాంత ప్రజలు తనను ఆశీర్వదిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, సిద్దిపేట శేఖర్‌రెడ్డి, అల్లాపురం సర్పంచు కొలను శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నాయకులు గోశిక వినయ్, పెద్దగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కోమటిరెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

### టిపిసిసి స్టార్ క్యాంపెయిన్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**తిప్పర్తి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని టిపిసిసిస్టార్ క్యాంపెయిన్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడినడ వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో ఉన్న బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు రాజీనామా చేసి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ బెదిరంపులతో తెరాస పార్టీలో చేర్చుకొని చేరిన తర్వాత మండల అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోకుంట సొంత ప్రయోజనాలతో చూసుకున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని మరోసారి నమ్మడానికి నల్లగొండ ప్రజలు సిద్దంగా లేరని ఆయన ఓటమి ఇప్పటికే ఖాయం అయిందని అందుకే పాత కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే కాబట్టి ఎవరు అధైర్య పడవద్దని మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం వస్తుంది అందరికి సంక్షేమ ఫలాలు అందుతాయని ఇండ్లు లేని వారికి ఆనాడు ఎన్ని ఇండ్లు కట్టించామని రైతులకు పేదలకు, యువతకు అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని రాబోయే 30 రోజుకు కలిసి కట్టుగా కష్టపడితే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. 5 సంవత్సరాలు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం అని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తిప్పర్తి జెడ్పిటిసి పాశంరామ్‌రెడ్డి, నాగులవంచ విజయలక్ష్మి, లింగారావు, తిప్పర్తి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకూరి రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుదీర్, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, పాశం సంపత్‌రెడ్డి, తిప్పర్తి ఎంపిటిసి 1 పల్లె ఎల్లయ్య, బత్తిని మట్టయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆదిమూలం ప్రశాంత్, ముత్తినేని శ్యాంసుందర్, మర్రి యాదగిరి, మర్రి మదన్, పుల్లంపట్ల ప్రవీణ్‌కుమార్, ఆదిమల్ల సురేష్, జాకటి మోష, సతీష్‌రెడ్డి, వెంకన్న, అంబేద్కర్, గూడూరి వెంకట్‌రెడ్డి, మాతంగి శోభన్ సాయిలు, జానమ్మ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఇచ్చిన మాట నెరవేర్చిన..ఓటు వేసి ఆదరించండి



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త**
అమ్మనబోలు మరియు పరిసర గ్రామాల ప్రజల చిరకాల కోరిక అయినటువంటి నూతన మండల ఏర్పాటు చేస్తానని ప్రతి ఒక్కరి కోరికను తీరుస్తానని మాట ఇచ్చి దానిని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్ళి పూర్తి చేసానని, ఈ ప్రాంత ప్రజల కకోరికను తీర్చిన ముఖ్యమంత్రికి ఓటు రూపంలో తమ కృతజ్ఞత తెలుపునే సమయమిదని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.ఇటీవలి నూతన మండలంగా ఏర్పడిన అమ్మనబోలులో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఆయన హాజరయి మాట్లాడారు.మండలం ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే తమ గ్రామానికి రావడం పట్ల గ్రామస్థులు ఆనందంగా ఆయనకు ఘన స్వాగతం పలికారు.కేసీఆర్‌కు జేజేలు పలుకుతూ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గత 60 ఏండ్లలో చేయని అభివద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ కొద్ది కాలంలోనే చూపించి ఔరా అనిపించేలా అభివృద్ధి పరిచి చూపించిన ఘనత కేసీఆర్‌దేనని ఆయన అన్నారు.వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను బలపరిచి గెలిపించి కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని ఆయన అన్నారు.మూడోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మరిన్ని అభివృద్ధి , సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, సర్పంచ్ బద్దం వరలక్ష్మి రాంరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలకు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలి

### నల్లగొండ జిల్లా డిఆర్‌డిఓ కాళిందిని





**కట్టంగూర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలని నల్లగొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి కాళిందిని పేర్కొన్నారు. ఆదివారం కట్టంగూరు మండలంలోని అయిటిపాములలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని, రికార్డులను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు సరైన గిట్టుబాటు ధర లభిస్తోందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండి సీరియల్‌వారీగా కొనుగోలు చేయాలని, మాయిచర్ 17శాతం ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. వానకాలం సీజన్ కొనుగోలును త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. డిఆర్‌డిఓ తనిఖీ సందర్భంలో ఆమె వెంట కట్టంగూర్ ఎపిఎం చౌగోని వినోద, విబికెలు శోభ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్దం

### కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం



**చిట్యాల రూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారని, నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి ఉందని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని వివిధ పార్టీలకి చెందిన యువజన నాయకులు, ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షులు బడే రవి, రాచకొండ రమేష్, నమ్ముల లోకేష్, నమ్ముల సందీప్, ఉయ్యాల నవీన్, అర్జున్,కిరణ్, మణి, ప్రదీప్, చరణ్, సాకేత్, మణికంఠ, రాకేశ్,కిషోర్, సాయిలతో పాటు పలువురు పార్టీలో చేరారు. వీరికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ గ్యారంటీ పథకాలపై ప్రజల్లో నమ్మకం ఏర్పడిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. పార్టీ గెలుపే లక్ష్యంగా గ్రామాల్లో విస్తృతం ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్‌కుమార్ గౌడ్, నాయకులు దుబ్బ కుమారస్వామి, బండ అంజయ్య, దోర్నాల రామచంద్రం, కాసర్ల నర్సింహా, అంబాల ప్రవీణ్, నమ్ముల కిరణ్,కాసర్ల రాజు, దొంతరబోయిన శ్రీకాంత్, బొడిగె రామకృష్ణ, మహేష్, కుర్మతి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

## నకిరేకల్ మాజి ఎమ్మెల్యే వేముల వీరేశం

*రామన్నపేట, అక్టోబరు29 ప్రభాతవార్త*

దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నకిరేకల్ మాజి ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టి ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిదిలోని జనంపల్లి, ఇస్కిల్ల, ఉత్తటూరు గ్రామాలలో ఆదవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పూలమాలలతో ,శాలువాలతో ఘనంగా మంగళహారతులతో స్వాగతం పలికారు. గ్రామాలలోని ప్రదాన కూడళ్ళలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గ్రామాలలో పెద్ద ఎత్తున యువత, మహిళలు కాంగ్రెస్ పార్టి వైపే మొగ్గ చూపుతున్నారని, కోమటిరెడ్డి బ్రదర్స్ నాయకత్వంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసి చూపుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టిలో గెలిచి తన స్వలాభం కోసమే డబ్బులకు అమ్ముడుపోయి ఎమ్మెల్యే పార్టి మారారని, ఈ విషయంపై పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు వివరణ ఇవ్వాలని సవాల్ విసిరారు. నీతి నిజాయితీగా మాట్లాడితే టీఆరెస్ పార్టీలో తమ విలువలను కోల్పోవలసివస్తుందని, ధర్మారెడ్డి, ఎర్రకాలువ నిర్మాణం చేపట్టడంలో జిల్లా మంత్రి,స్థానిక ఎమ్మెల్యే తీవ్రంగా విఫలం చెందారని వివరించారు . కేవలం ఈ కాలువలను ట్రయల్‌రన్‌కే పరిమితం చేసి చేతులుదులుపుకున్నారని, ఈ కాలువలను తేవడంలో విఫలమై ప్రజల ముందు స్థానిక ఎమ్మెల్యే దోశిగా మారారని ఆరోపించారు. ట్రయల్ రన్‌కి పరిమితం చేశారని రైతాంగానికి సాగునీరు అందించడంతో విఫలమయ్యారని విమర్శించారు. రాజకీయ బిక్ష పెట్టిన కోమటిరెడ్డి బ్రదర్స్‌ను మర్చిపోవడం విడ్డూరంగా ఉందని, కాంగ్రెస్ కార్యకర్తలను ముట్టుకుంటే గ్రామాల్లో తిరుగలేవని స్థానిక ఎమ్మెల్యేకు సవాలు విసిరారు. రాష్ట్రంలో సోనియమ్మ రాజ్యంతోనే పేదలకు లబ్ది చేకూరుతుందని అన్నారు. తనకు తమ బిడ్డగా ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి భారి మెజారిటితో గెలిపించాలని కోరారు. మండల పార్టి అద్యక్షులు సిరిగి మల్లారెడ్డి మహిళా విభాగం అద్యక్షురాలు గాదె శోభారాణి, జినుకల ప్రబాకర్ ,పూస బాలకిషన్, బత్తుల కృష్ణాగౌడ్,జెల్లా వెంకటేశం,మేడి రవిచంద్ర, గోదాసు పృధ్విరాజ్, ఎండి అక్రమ్, ఎండి రెహాన్, బొంత మల్లేశంలు పాల్గొనగా జనంపల్లిలో శ్రీనివాస్‌రెడ్డి, బొంత పాండు, మేడబోయిన వెంకటేశ్వర్లు, ఎం.డి గౌస్, చల్లమల్ల రవీందర్‌రెడ్డి, వరికుప్పల శ్రీరాములు, చల్లమల్ల యాదిరెడ్డి, కుకుడాల ఉపెందర్‌రెడ్డి, వరికుప్పల శ్రీకాంత్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి వేముల వీరేశం పార్టీ కండువాలను కప్పిపార్టీలోకి ఆహ్వానించారు.



# అందుబాటులో ఉండని హాస్టల్ వార్డెన్లు

### చుట్టపుచూపుగా వచ్చిపోతున్న వైనం

### ఆగమ్మగోచరంగా మారిన విద్యార్ధుల భవితవ్యం

*రామన్నపేట, అక్టోబరు29 ప్రభాతవార్త*

"పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటం"లా తయారైంది ఇక్కడి వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్ధుల పరిస్ధితి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద విద్యార్ధుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ నాణ్యమైన విద్య, పౌష్టికాహారానికి ప్రాధాన్యతనిస్తుండగా కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా అది అమలు కాకుండా పోతుంది. దీంతో నేటి విద్యార్థులు రేపటి పౌరులుగా మారాల్సిన వారు వారి భవితవ్యం కుడితిలో పడ్డల ఎలుక మాదిరిగా మారుతుంది. స్దానికంగా ఎస్సీ బాలుర, బాలికల ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండాల్సిన వార్డెన్లు కనీసం అందుబాటులో లేకపోవడంతో విద్యార్ధుల ఆలనా పాలనా చూసేవారు కరువయ్యారు. ఇదే కాకుండా విద్యార్ధులకు పౌష్టికాహారం అందజేయడానికి



ప్రభుత్వం సన్నరకం బియ్యం సరఫరా చేస్తుండగా ఇక్కడి వార్డెన్లు రేషన్ ద్వారా అందిస్తున్న బియ్యాన్ని తీసుకుని వాటిని పాలిష్ చేయించి వాటినే విద్యార్ధులకు ఆహారంగా అందిస్తున్నారని, క్రమం తప్పకుండా ప్రభుత్వం చెప్పిన విదంగా మెనూ ప్రకారం ఆహారం అందించాల్సి ఉండగా వాటిని పట్టించుకోకుండా వారి ఇష్టానుసారంగా అందుబాటులో ఉన్న వాటిని నాసిరకంగా ఉన్న ఆహారాన్ని విద్యార్ధులకు పెడుతున్నట్లు పలువురు విద్యార్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబదిత ఉన్నతాధికారులు ప్రభుత్వ హాస్టల్సపై నిఘా ఉంచి వాటిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని పలువురు విద్యార్ధుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# దేశానికే అదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌దే

*మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 29 ప్రభాతవార్త*

అభివృద్ధి సంక్షేమంలో దేశానికి తెలంగాణను అదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కిందని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. అదివారం పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ఈనెల 31న పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు మైదానంలో మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించే ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా అశీర్వాద బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి చేయడంలో దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో కెసిఆర్ ముందున్నారన్నారు. ముఖ్యంగా రైతుబా ంధువుడిగా రైతుల కోసం 24గంటలు విద్యుత్ అందించిన ఘనత అయనదేనన్నారు. దేశానికి అన్నం పెట్టే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాన్నిదేనన్నారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ తెలంగాణలో మాయ మాటలతో ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తుందన్నారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. కెసిఅర్ భీమా రైతులకు ధీమాగా మారిందని, రైతులకు రైతుబంధును 16వేలు అందించేందుకు, మహిళలకు గ్యాస్ సిలిండర్‌ను



రూ.400లకే అందించేందుకు, అరోగ్యశ్రీ ద్వారా 15లక్షల వరకు పెదవారికి ఉచిత వైద్యం కల్పించేందుకు నూతనంగా మ్యానిఫెస్టో విడుదల చేశారని తెలిపారు. 2014 నుండి 2023 వరకు మిర్యాలగూడ నియోజకవర్గంలో 2959 కోట్ల 74లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. దాదాపు 6 కోట్ల రూపాయలతో కెసిఅర్ కళాభారతి, 132 కోట్లతో రోడ్డు వెడల్పు, పట్టణ సుందరీకరణ పనులు జరుగ ుతుం దన్నాయన్నారు. అరు కోట్ల రూపాయలతో హైద్రాబాద్ జూబ్లీహిల్స్‌లో ఉన్న విధంగా మిర్యాలగూడలో వైకుంఠధామాన్ని నిర్మించడం జరిగిందన్నారు. జనరల్ అసుపత్రిని 300 పడకల అసుపత్రిగా మార్చుతామమని, మెడికల్ కళాశాల, వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ఖచ్చితంగా ప్రయత్నం చేస్తానన్నారు. ఎన్నికల్లో లబ్దిపొందేందుకు కొందరు నాయకులు మాటలతో ప్రజలను మ ు భ్య ె పె డ ు త ు న్నా ర ని, సొంతవార్డులో అభివృద్ధి చేయని వారు నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తారో ప్రజలు అర్ధం చేసుకోవాలన్నారు. టికెట్ కోసం గాంధీభవన్లో కుమ్ములాడుకునే కాంగ్రెస్ నాయకులు ప్రజలను ఏం ఉద్దరిస్తారన్నారు. ఈ సమావ ేశంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి, ఎఎంసి వైస్‌చైర్మన్ వీరకోటిరెడ్డి, జిల్లా పరిషత్ కో-అప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, పాలుట్ల బాబయ్య, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఎబిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఅర్ఎస్ నాయకులు చిర్ర మల్లయ్యయాదవ్, హతీరాం, అన్నభీమోజు నాగార్జునాచారి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త




## అవినీతి నియంతృత్వ దోపిడి వ్యవస్థను బొందపెట్టాలి

*మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 29 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడితే..ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గ్రామీణ, పట్టణ ప్రజల జీవన ప్రమాణస్థాయిలో మార్పు వస్తుందని..గుడిసెలు లేని తెలంగాణను కోరుకుంటే..అందుకు భిన్నంగా సిఎం కెసిఅర్ అవినీతి, అసమర్థ, అబద్దాల పాలన కారణంగా తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోతారని, బిఅర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని జాగో తెలంగాణ కన్వీనర్ అకునూరి మురళి పిలుపునిచ్చారు. అదివారం టిఎస్‌డిఎస్, జాగో తెలంగాణ సంయుక్తంగా చేపట్టిన ఓటర్ల చైతన్య బస్సు యాత్ర మిర్యాలగూడకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ వేల కోట్లతో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్ట్ మూడేళ్లకే కుంగిపోయిందన్నారు. సుమారు 36లక్షల ఎకరాలకు డిజైన్ చేసిన ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో జరిగిన అవినీతినీ ప్రజలు గుర్తించాలన్నారు. విద్య, వైద్య రంగాల విధ్వంసం జరిగిందని, విశ్వవిద్యాలయాల్లో 74శాతం ఫ్యాకల్టీ లేదని,ఉస్మానియా అసుపత్రి కూలిపోయే దశకు చేరుకొని డాక్టర్లు భయం భయంగా అపరేషన్లు చేసే పరిస్థితులు ఉన్నాయన్నారు. సిఎం కెసిఅర్ రాజకీయం తప్ప పరిపాలన ఇష్టం లేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టక్ ఇంకా పూర్తి కాలేదన్నారు. రైతుబంధు పేరిట వ్యాపార, ఇతర ధనిక వర్గాలకు వేల కోట్లను వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్లు చెప్పారు. అవినీతి నియంతృత్వ దోపిడి వ్యవస్థను పెంచి పోషించేందుకు ఒక్కటైన బిఅర్ఎస్, బిజెపి, ఎంఐఎం పార్టీలను నమ్మవద్దని, ఈ కూటిమికి బుద్ది చెప్పాలని కోరారు. ఓటర్ల చైతన్య యాత్ర కార్యక్రమంలో టిఎస్‌డిఎఫ్ వేదిక సలదారు వినాయక్‌రెడ్డి, జెవి చలపతిరావు, సమన్వయకర్త పద్మజషా, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మినారాయణ, జాగో నేత ఎం.హనేష్, కో-కన్వీనర్, సిపిఐ ఎంఎల్ ప్రజాంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నైనాల గోవర్ధన్, జానయ్య, ప్రగతిశీల యువజన సంఘం ప్రదీప్, విద్యావందుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, వేనేపల్లి పాండురంగారావు, రాజ్‌కుమార్, మాజీ పిడిఎస్‌యూ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శి బిక్షం, కళాకారులు బాల నరసయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం, గంజాయి పట్టివేత

*మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 29 ప్రభాతవార్త*



అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలతో పాటు ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన గంజాయిని అదివారం మిర్యాలగూడ ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల మండలం తాళ్లవీరప్పగూడెం గ్రామంలో అటోలో 4కాటన్ల విస్కీ, రెండు కాటన్ల బీర్లను తరలిస్తున్న బత్తిని సునీత, బెల్లంకొండ నవీన్‌లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా వీర్లపాలెం గ్రామంలో రాజ్‌కుమార్‌మాండల్ అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు అతని ఇంట్లో సోదాలు చేయగా అరకిలో ఎండు గంజాయి దొరికింది. ఈ మేరకు గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు ఎల్.లావణ్య, పర్వీన్, రామకృష్ణలున్నారు.

# తిరుమలగిరి భారీ బహిరంగ సభకు తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

నూతనకల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:

తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో నిర్వహిస్తున్న సమర శంఖారావం బారీ బహిరంగ సభకు మండల కేంద్రంతో పాటు మండల పరిదిలోని ఆయా గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బారీగా తరలివెళ్లారు. ఈ సభకు సీఎం కేసీఆర్ హాజరవుతుండడంతో ప్రజలంతా బారీగా బయలుదేరి వెళ్లారని, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, రైతుల కోసం ఏర్పాటు చేసిన రైతుబంధు వంటి అనేక పథకాలే వారి హ్యాట్రిక్ విజయానికి పునాదులు అవుతాయని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. తరలివెల్లిన వారిలో ఎంపీపీ బూరెడ్డి కళావతి రెడ్డి, జెడ్పీటీసీ కందుల దామోదర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, సర్పంచ్ల పోరం మండల అధ్యక్షులు చూడి



లింగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యువజన సంఘాల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు లచ్చిరెడ్డి

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త



ప్రతే ్యక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నేరేడుచర్లకు చెందిన కొణతం లచ్చిరెడ్డి ఆదివారం బిఆర్ఎస్ పార్టీలోచేరగా హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి గులాబి కండువా కప్పి ఆహ్వానించారు. లచ్చిరెడ్డితోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కట్ట వెంకటరెడ్డి, లావుడియా, శ్రీనునాయక్, తిక్కల రామారావులు కూడా పార్టీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి హ్యాట్రిక్ విజయానికి కార్యకర్తలు చిత్తశుది ్ధతో పని చేయాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీలో పని చేసే నాయకులకు, కార్యకర్తలకు ఎల్లపుడు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, బిఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు అరబండిసురేష్, కొణత ం సత ్యనారాయణరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ అప్పిరెడ్డి, మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, గ్రంధాలయ కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయులు, మత ్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, కౌన్సిలర్లు బాషా, సాయి, పట్టణ మహిళ అధ్యక్షురాలు కట్ట కళావతి, పిఏసిఎస్ చైర్మన్ అనంతు శ్రీను,కల్లూరు సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, వల్లంశెట్ల రమేష్‌బాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, ఇంజమూరి రాజేష్, బొల్లేపల్లి సీతారాములు, పంగ శ్రీను, వజ్రంశ్రీను, జానీ, మారయ్య, ఐత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా పసుల అశోక్‌యాదవ్ నియామకం

నూతనకల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:



యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు నాగం సుదాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పసుల అశోక్‌యాదవ్‌ను నియమించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అశోక్ యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పెద్దలందరికీ దన్యవాదాలు తెలియజేసి పార్టీ అబివృద్ధి కొరకు, జరగబోయే ఎన్నికల్లో విజయం సాదించడానికి అహర్నిశలు శ్రమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మహేశ్వరం, చంద్రకళ, వెంకన్న, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు జటంగి గణేష్, సామ ఉపేందర్‌రెడ్డి, రేణుగుంట రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ పాలన, అభివృద్ధిని చూసి గెలిపించండి

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్వచ్ఛ పాలన అభివృద్ధిని చూసి మరోసారి గెలిపించాలని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి కోరారు. ఆదివా రంనే ే ్ఎడుచర్లలో బిఆర్ఎస్ పార్ ్టీ కార్యాల యంలో ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్ కలిగిన నాయకుడని కొనియాడారు. ఈనెల 31న హుజూర్ నగర్‌లో జరిగే ముఖ్యమంత్రి ఆశీర్వాద సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చే విధంగా ప్రచారం నిర్వహి ంచి జయ ప్రదం చేయాలని కోరారు. ఈ సభతో హుజూర్‌నగర్‌లో మరొక పార్టీ చెప్పుకోవద్దని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, రాబోయే ఎన్నికల్లో ప్రజలకు అందించనున్న నూతన పథకాలు మేనిఫెస్టోను ఇంటింటికి చేరవేయాలన్నారు. రైతుబంధు, దళితబంధు,బిసిబంధు లాంటి అద్భుత పథకాలు ప్రపంచంలో ఏ దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. మరోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు రూ.3వేల పెన్షన్, రూ.400లకే గా ్యస్ సిలిండర్, రూ.2 వేల నుండి రూ.5వేల వరకు పెన్షన్, రూ.10 వేల నుండి రూ.15వేల వరకు రైతుబంధు పెంపు, సన్నబియ్యం, కెసిఆర్ బీమా పథకం తదితర అంశాలను ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. అక్కడ సీట్లు అ మ్ము



కున్నడబు ్బలతో ఇక్కడ నాయకులను గొర్రెల్లా కొనుగోలు చేస్తున్న నాయకత్వం కావాలో, అర్ధరాత్రి తలుపు తట్టినా సహాయం అందించే నాయకత్వం కావాలో ప్రజలకు అవగాహన కల్పించాల్సి న బాద్యత కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు. కెసిఆర్ ఏ మాట చెప్పినా అమలు చేస్తాడని ఇది ప్రజలు ఎరిగిన సత్యమన్నారు. మాయమాటలు నమ్మితే ప్రజలు మోసపోయే ప్రమాదం ఉన్నందున కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. అంతకుముందు మండలంలోని దిర్శించర్ల బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఎమె ్మల్యే ్య శానంపూడి సైదిరెడ్డి పేరు మీద గ్రంధాలయ అభివృద్ధికమిటి చైర్మన్ గుర్రంమార్కండేయులు ప్రత్యేకంగా తయారు చేయించిన ఎన్నికల ప్రచారం పాటల సిడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు అరబండి సురేష్‌బాబు, కొణతం సత్యనారాయణరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ అప్పిరెడ్డి, మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మత ్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, పిఏసిఎస్ చైర్మన్ అనంతు శ్రీను, కౌన్సిలర్లు బాషా, సాయి, గ్రంధాలయ చైర్మన్ గుర్రంమార్కండేయ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత ్తలూరి సైదులు, పట్టణ మహిళ అధ్యక్షురాలు కట్ట కళావతి, నాయకులు వల్లంశెట్ల రమేష్‌బాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, కరీముల్లా, వెంకన్న, నారాయణ, రాజేష్, చం ద్రయ్య , వెంకటరెడ్డి, మారయ్య, శ్రీను తదితరులున్నారు.

## సూర్యాపేట వార్త

## కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

ఆలేరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:



ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఎమ్మెల్యే అబ్యర్థి బీర్ల ఐలయ్య చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆలేరు మండల కేంద్రం రాఘవాపురం, కొలనుపాక, ఆలేరు గ్రామల నుండి ఆదివారం రోజున బీఎస్‌పీ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు తుంగ కుమార్ ఆద్వర్యంలో తన అనుచరులతో 50 మందితో అయిలయ్య సమక్షంలో యాదగిరిగుట్ట తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ కార్డు సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి ప్రజలకు వివరించి గెలుపు లక్ష్యంగా సైనికుడిలా పని చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని దీమా వ్యక్తం చేశారు.

## బీర్ల ఐలయ్య గెలుపు కోసం ప్రత్యేక పూజలు

ఆలేరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:



ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అబ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం బహదూర్ పేట, చొల్లేరు, కాంగ్రెస్ నాయకులు మేడారం సమ్మక్క సారక్క గిరిజన దేవతలకు ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ గడ్డమీద శ్రీనివాస్, దొంతిసారం శంకర్, ఆర్యోజు శ్రీనివాస్, గడ్డంమిది పెద్ద శ్రీనివాస్, కమ్మంపల్లి శివకుమార్, లింగాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

పెన్‌పహాడ్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:



ప్రతి ఇంటికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చేరవేయాలని సర్పంచ్ దరావత్ బిక్షం నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని న్యూ బంజారా హిల్స్ తండా గ్రామంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రతి ఒక్కరికి మేలు చేసే విధంగా ఉందని ఆసరా పించన్ల పెంపు, సౌభాగ్య లక్ష్మీ, రైతు బీవ పెంపు పేదలకు వర్తింపు, రైతుబందును 16 వేలకు పెంపు, కేసీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా 15 లక్షల వరకు వైద్య సౌకర్యం లాంటి ప్రతి పథకాలు ప్రజా రంజక పథకాలని వీటిని సద్వినియోగం చేసుకోవాలంటే అందరూ బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి మూడోసారి జగదీష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు హుస్సేన్, మల్సూర్, రూప్ల, సక్రు, శ్రీనివాస్, కళ్యాణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హామీలన్ని అమలు చేస్తే, అక్రమ అరెస్టులు, భయమెందుకు

**రాజాపేట ప్రభాతవార్త:**

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలేరుకు విచ్చేస్తున్న సందర్భంగా రఘునాధపురం మండల సాధన కమిటీ ఆరుగురు సభ్యులను ఆలేరు డివిజన్ కార్యాచరణ కమిటీ 13 మంది సభ్యులను రాజాపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారికి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ కాలే సుమలత, మేడిశెట్టి సురేందర్, సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం, ఇతర నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసనలు తెలిపే హక్కును హరించడం, రాజకీయ పార్టీల నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం కేసీఆర్ ప్రభుత్వ పతనానికి, స్థానిక ఆలేరు ఎమ్మెల్యే ఓటమికి నిదర్శనం అని, అందులో భాగమే ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం ఆలేరులో బీఆర్ఎస్ ఎన్నికల ఆశీర్వాద సభలో ప్రజలు, రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులు పెద్ద ఎత్తున ప్రజా సమస్యలపై ప్రధానంగా ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తారని, రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడిందని 2021లో ప్రనకటించి ఎందుకు ఆచరణ లేదని నిలదీస్తారనే భయంతో, గత ఎన్నికలలో ఇచ్చిన హామీల సంగతేమిటని ప్రశ్నిస్తారనే భయంతోనే ఆలేరు పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి, రాజాపేట పోలీస్ స్టేషన్‌కు తరలించడం, రఘునాధపురంను మండలంగా ప్రకటించాలని నాలుగు వందలకుపైగా రోజులు పోరాడితే, అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయం, అక్రమం, అప్రజాస్వామికమని, అరెస్టుఅయిన ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కల్లెపు అడవయ్య, బీజేపీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి చిరిగ



శ్రీనివాస్, సీపీఎం జిల్లా నాయకులు ఎంఎ ఎగ్బాల్, వైఎస్ఆర్‌టీపీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గ్యార నరేష్‌లు తీవ్రంగా గర్షించారు. అరెస్టు అయిన వారిఓల జూకంటి పౌల్, బోగ సంతోష్, దూసరి రాఘవేంద్ర, ఎండి.సలీం, బండెల సుభాష్, అరెస్టుఅయిన రఘునాధపురం కాంగ్రెస్, బీజేపీ నాయకులు చల్లూరు చిన్న పోషయ్య, బుడిగ పెంటయ్య, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, కటకం నగేష్, బింగి రమేష్, కర్నాటి రాజేష్, కలకుంట్ల కొముర్యలు ఉన్నారు. అరెస్టులను ఖండిస్తూ రాజాపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ప్రింట్ మీడియా జిల్లా నాయకులు ఉప్పల మేష్, సిపిఐ జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య, ఇంజ హేమలత, సిపిఐ మండల కార్యదర్శి శివుల్ల లింగం, మూల రాములు, బొద్దుల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. రాజాపేట మండలం రఘునాధపురం మండలంను ఏర్పాటు చేయాలని పొట్టిమరి చౌరస్తాలో దీక్ష చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమ అరెస్టు చేసిన తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ప్రోద్బలంతో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి చల్లూరు చిన్న పోషయ్య, మార్కెట్ మాజీ డైరెక్టర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్‌ను, యువజన నాయకులను అక్రమ అరెస్టును రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.

## భువనగిరి అసెంబ్లీ ఎన్నికల బరిలో రింగ్రోడ్ బాధిత రైతులు

**భువనగిరి ప్రభాతవార్త:**



జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం నుండి రీజినల్ రింగ్రోడ్ బాధిత రైతులు ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేయాలని నిర్ణయించింది. రింగ్ రోడ్డు కారణంగా భువనగిరి నియోజకవర్గంలో భూములు కోల్పోయిన దాదాపు 20 గ్రామాల రైతులు వలిగొండ మండలం వర్కట్టుపల్లి గ్రామంలో సమావేశం పై విధంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా త్రిబుల్ ఆర్ రైతు బాధిత సంఘ నాయకుడు తంగేళ్లపల్లి రవికుమార్ మాట్లాడుతూ.. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పు కోసం 18 నెలలుగా పోరాటం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధిత రైతుల సమస్యను పట్టించుకోక నిర్లక్ష్యం వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయగిరిలో ఇద్దరు రైతులు భూములు కోల్పోయి భవిష్యత్తు నాశనమైందని పిల్లల పెళ్లిళ్లు చదువులు ఏ విదంగా చేయాలని, తాము ఏ విధంగా బ్రతకాలని మానసిక ఆవేదనతో చనిపోయిన ప్రభుత్వాలు పట్టించుకోలేదని అననఆనరు. అలైన్మెంట్ పేరుతో భూమలు గుంజుకొని రైతుల చావులకు కారణమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి రైతులే ఎమ్మెల్యేలుగా గ్రామానికి ముగ్గురు చొప్పున 20 గ్రామాల నుండి 60 మంది నామినేషన్ వేయాలని రవికుమార్ కోరారు. రింగ్ రోడ్డు బాధిత రైతుల ఆవేదన తెలవాలి అంటే ప్రభుత్వాలకు బాధిత రైతులు ప్రజల్లోకి వెళ్లి దేశానికి వెన్నుముకైనా రైతులను ఏ విధంగా ప్రభుత్వాలు నష్టం చేస్తున్నాయో వివరించాలని అన్నారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పు చేసేంతవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. రైతు ప్రతినిధి అభిశక్తి పాండు యాదవ్ మాట్లాడుతూ.. రాయగిరిలో రైతులపై బీఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. రైతులంతా ఐక్యంగా ఉండి అలైన్మెంట్ మార్పు కోసం పోరాటం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో భువనగిరి మండలం తుక్కాపురం, పెంచికలపాడు, రాయగిరి, గ్రామాల బాధిత రైతులు, చౌటుప్పల్ మండలం నేలపట్ల, కుండ్ల గూడెం, మందోల్ల గూడెం, లింగారెడ్డిగూడెం, తాళ్ల సింగారం, చౌటుప్పల్, గ్రామాల రైతులు, వరిగొండ మండలం, వర్కుట్‌పల్లి, గోకారం, పొద్దుటూరు, సంగం, పైల్వాన్‌పురం, కాంచనపల్లి, టేకుల సోమారం, రెడ్ల రేపాక, గ్రామాల రింగ్ రోడ్డు బాధితులు రైతులు పాల్గొన్నారు. రైతు ప్రతినిధిలు మాడుగుల యాదగిరి, గుండు దానయ్య గౌడ్, కొప్పుల యాదిరెడ్డి, వల్లూరి భోగయ్య, వెంకటయ్య గౌడ్, పబ్బు శివకుమార్ తోపాటు 100 మంది రింగ్ రోడ్డు బాధిత రైతు నాయకులు పాల్గొన్నారు.

## చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి

**వలిగొండ ప్రభాతవార్త:**

గత 70 సంవత్సరాల నుండి జరగని అభివృద్ధి కేవలం 9 సంవత్సరాలలోనే వలిగొండ మండలం అభివృద్ధి చేసానని, మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే వలిగొండ మండలాన్ని అన్ని హంగులాలలో సుందర పట్టణంగా తీర్చి దిద్దుతాను అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం పట్టణంఓలని శ్రీ రేణుక ఎల్లమ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడుతూ.. రెండు పర్యాయాలు గెలిపిస్తే మీ అందరికి ఎన్నో విధలుగా సహకారం అందించి మౌళిక వసతులు కల్పించినని, మరొక్కసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, ఎమ్మె లింగస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వంగాల వెంకన్న గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, చెరుకు శివయ్య, సర్పంచ్‌లు కొమరెల్లి సరిత సంజీవ రెడ్డి, జక్క వెంకట్ రెడ్డి, గూడూరు శివశాంతి రెడ్డి, మద్దెల మంజుల, ఎంపీటీసీ పలుసం రమేష్, సామనబోయిన రమేష్, శ్రీను, సాలిపురం సాగర్ రెడ్డి, ఆయిటిపాముల రవీంద్ర, సత్యనారాయణ, ప్రభాకర్, కళ్లెం మారయ్య, పొలెపాక బిక్షపతి, సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ మొగిళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడికి పాలాభిషేకం

**భువనగిరి ప్రభాతవార్త:**

తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే బీసి నాయకున్ని ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెడతామని బిజెపి జాతీయ నాయకత్వం ప్రకటించడం పట్ల ఓబిసి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఇబిసి జిల్లా అధ్యక్షులు దుర్గపతి లక్ష్మినారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఓబీసీ నాయకులు మాట్లాడుతూ..ఏ రాజకీయ పార్టీ భారతదేశ చరిత్రలో బిసి



ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించిన బిజెపి జాతీయ నాయకత్వాన్ని బీసీలంతా కృతజ్ఞతలతో తెలపడంతో పాటు అండగా ఉండాలని కోరారు. బీసీలు ఒక్కసారి ఆలోచించి తమకు న్యాయం చేసే భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నపురం శ్రీశైలం, మున్సిపల్ ఫ్లో రీడర్ మాయ దశరథ, పట్టణ అధ్యక్షులు జనగాం నరసింహాచారి నల్ల మాజె వెంకటేష్. బలరాం, లక్ష్మణ్, సంతోష్, శ్రీకాంత్, కిరణ్ తదితరులు పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.




## తుర్కపల్లి మండలంలో గడప గడపకు కాంగ్రెస్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ కార్డు గూర్చి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యకి చేతి గుర్తు మీద ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలింపించాల్సిందిగా కోరుకుంటూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, వీరారెడ్డిపల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, జిల్లా యస్‌సిసెల్ అధ్యక్షులు సోన్నాయిల రఘు, జల్లా ఎక్సగిటివ్ మెంబర్ దొనికేనా వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు భూక్యా రాజారామ్ నాయక్, ఉప సర్పంచ్ సముద్రాల వెంకటేష్, గ్రామ అధ్యక్షులు గజ్జి వెంకటేష్ యాదవ్, కొండాపురం నర్సింహా, యూత్ కాంగ్రెస్ నాయకులు, బలరాం గౌడ్, సునీల్, సందీప్ గౌడ్, జిన్నా కరుణాకర్, వార్డు మెంబర్ నర్సింహా, లక్ష్మణ్, యూత్ అధ్యక్షులు బాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి, రమేష్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కుశంకుల కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు బయలుదేరిన తుర్కపల్లి మండల నాయకులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



ఆలేరులోని కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తుర్కపల్లి మండలం నుండి భారీ సంఖ్యలో నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీనికలల్, వైస్ ఎంపిపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపిటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, సోక్కుల మోహన్ రెడ్డి, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, వెన్నకూచి రామ్మోహన్ శర్మ, నాగారం మహేందర్, ఇమ్మడి మల్లప్ప, రామావత్ మంజుల మహేందర్ నాయక్, ఏఎంసీ డైరెక్టర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా బిఆర్ఎస్ మండల శ్రేణులు

**మోటకొండూర్ ప్రభాతవార్త:**

ఆలేరులో ఆదివారం జరిగే ప్రజా ఆశీర్వాద సభకు మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రమాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ప్రజా ఆశీర్వాద సభలో కెసిఆర్ నూట ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలును ఖాయమన్నారు. ఈ ప్రజా ఆశీర్వాద సభకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజప్రతినిధులు భారీగా తరలి వెళ్లారు.

# నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకు సముచిత స్థానం

## పదవులు అనుభవించి పార్టీ వీడిన వారికి బుద్ధి చెప్పాలి

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త*

తెలంగాణలో మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెలంగాణ ఉద్యమకారులకు పార్టీలో, నామినేటెడ్ పదవుల్లో సముచితస్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని మఠంపల్లి రోడ్డులోగల శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగిన నియోజకవర్గ తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని అమర వీరులకు నివాళులర్పించి అనంతరం తెలంగాణ తల్లికిపూలమాలలువేసి మాట్లాడుతూ అమరుల కుటుంబాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.5లక్షల ఆర్థిక సహాయం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో నాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్యే, ఎంపి పదవులు ఇచ్చి సత్కరించిన ఘనత కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మొదట ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో కొంత మంది ఉద్యమకారులకు నామినేటెడ్,పార్టీ పదవులను ఈ ప్రాంతంలో ఇచ్చానని, కరోనా వల్ల అందరికీ న్యాయం జరగలేదన్నారు. ఈసారి ప్రభుత్వం ఏర్పడగానే మరికొంత మందికి పదవులలు ఇచ్చి న్యాయం చేస్తానన్నారు. తెలంగాణ ఉద్యమంలో నిస్వార్థంగా పని చేసిన ఉద్యమకారులంటే తనకెంతో గౌరవమని అన్నారు. పదవులు అనుభవించి పార్టీకి ద్రోహం చేసి వెళ్లిన వారందరి భరతం పడతానన్నారు. ఉద్యోగాలు అమ్ముకునే వాళ్లు, కబ్జాదారులు మాత్రమే పార్టీని వదిలి వెళ్లారే కానీ నిజమైన నాయకులు, కార్యకర్తలు తన వెంటే ఉన్నారన్నారు. కష్టాలతో జీవితాన్ని ప్రారంభించిన తాను ఎంతో శ్రమపడి పేదల కష్టాలను తీర్చి స్థితికి వచ్చానన్నారు. సై యూత్ ద్వారా నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలకు



శ్రీకారం చుట్టి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత రూ.4వేల కోట్ల అభివృద్ధి పనులను చేశానన్నారు. నేను పుట్టిన ప్రాంతం, రుణం తీర్చుకునే విధంగా పని చేస్తా, పని చేస్తూనే ఉంటా అన్నారు. ప్రజా సేవ కోసం ప్రజలతోనే కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా మలిదశ ఉద్యమకారులు పార్టీలో, పార్టీ పదవుల్లో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని, ఉద్యమకారుల సంక్షేమ నిధిని రూ.కోటితో ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించి ఉద్యమకారులను డిమాండ్లను ప్రభుత్వం ఏర్పడగానే నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, ఉద్యమకారుల నాయకులు నగేష్ రాథోడ్, చిలకరాజు అజయ్‌కుమార్, పల్లెపంగ నాగరాజు, వేములూరి రంగాచారి, ఉమాకాంత్, హరిలక్ష్మణ్‌కుమార్, పానుగంటి వెంకన్న, మచ్చపోతుల కృష్ణ, జల్లేపల్లి వెంకటేశ్వర్లు, చెన్నబోయిన సైదులు, చెవుల కవిత, పిడమర్తి అజయ్, అంజి, దుండిగల నారాయణ, జూలకంటి రామనరసమ్మ, శీలం వీరయ్య, మంగమ్మ, జనిగా సందీప్, పచ్చిపాల ఉపేందర్, అట్లూరి హరిబాబు, జగన్‌నాయక్, గరిణె కోటేశ్వరరావు తదితరులున్నారు.

# పేదలను మోసం చేసిన ప్రభుత్వం

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తానని మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ ఓట్ల కోసం వస్తుందని ప్రజలు ప్రభుత్వం యొక్క అసమర్థతపై తీర్పు ఇవ్వాలని తెలంగాణ జాగో, ప్రజాస్వామిక వేదిక నాయకులు రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి, రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయకరెడ్డి, చలపతిరావులు అన్నారు. ఆదివారం పట్టణపరిధిలోని ఫణిగిరి గట్టు వద్ద అసంపూర్తిగా నిర్మాణమై ఉన్న 2వేల డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2012లో నాటి కాంగ్రెస్ హయాంలో 70శాతం పూర్తయిన ఇండ్లు ఆ తర్వాత ప్రభుత్వం మారి కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నికల హామీల ఇండ్ల నిర్మాణం ఉండిపోయిందన్నారు. పేదలకు పక్కా ఇండ్లు ఇస్తామని చెప్పడమే తప్ప అమలు కావడంలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, బడా బాబులకు కేరాఫ్ అడ్రస్‌అయిందన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు ప్రలోభాలకు



లొంగకుండా ఓటువేయాలని అన్నారు. అంతకుముందు పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంప్‌లో మార్నింగ్ వాకర్స్‌తో మాట్లాడినాయకులు, మేధావులు ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రాధాన్యత వివరించాలని, ప్రజలను చైతన్యం చేసి మంచి ప్రభుత్వాలను ఎన్నుకునే విధంగా కృషి చేయాలన్నారు. వారి వెంట రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మినారాయణ, ఆల్తాస్ జానయ్య, నైనాల గోవర్ధన్, మలిదశ ఉద్యమకారులు ఎడ్ల విజయ్, భిక్షంనాయక్ తదితరులున్నారు.

# దేవాలయాల్లో సంప్రోక్షణలు, పారాయణములు

*మేళ్ళచెరువు అక్టోబర్ 29 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, మండలంలోని అన్ని గ్రామాల్లో, అన్ని దేవాలయాల్లో శనివారం అర్ధరాత్రి ఘడియల్లో పూర్తయిన చంద్రగ్రహణ మోక్షం సందర్భంగా తెల్లవారుజామున ప్రతి దేవాలయంలో గోపంచకంతో, గంగాజలంతో, శుద్ధజలంతో శాస్త్రోక్తంగా సంప్రోక్షణలు నిర్వహించారు. శ్రీవినాయకస్వామివారికి తొలిపూజలు, అభిషేకములు నిర్వహించి పారాయణములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు జరిగాయి. రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, ప్రసాదాచార్యులు, మోప రానకృష్ణవ రాచార్యులు, సురేంద్రశర్మ, వెంకటప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎలాంటి ఫీజు లేకుండా అడ్మిషన్లు, వెంటనే దరఖాస్తు చేయాలి

*మేళ్ళచెరువు అక్టోబర్ 29 ప్రభాతవార్త*

స్థానిక శ్రీనగర్‌కాలనీలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆదివారం జరిగిన ఆరోగ్య సదస్సులో కోదాడ నర్సింగ్ కాలేజీ చైర్మన్ డాక్టర్ శ్రీపతిరెడ్డి మాట్లాడుతూ శ్రీతిరుమల నర్సింగ్ కాలేజీలో చేరదలుచుకున్న యువతీ యువకులకు ఎలాంటి ఫీజులు లేకుండా అడ్మిషన్లు ఇస్తామని, కోచింగ్‌లు ఇస్తామని తెలిపారు. నర్సింగ్ కాలేజీలో చేరదలుచుకున్న వారు వెంటనే దరఖాస్తు చేయాలని కోరారు. బిఎస్‌సి నర్సింగ్, ఎంఎస్‌సి నర్సింగ్ చేసిన వారు టీచర్సగా కావాలని, అర్హులైన వారు వెంటనే 9603366200 సెల్‌నెంబర్‌కు సంప్రదించాలని డాక్టర్ శ్రీపతిరెడ్డి కోరారు. ఈ సదస్సులో పలువురు వైద్యులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలి

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 29 ప్రభాతవార్త*



కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలను ఓడించి కాంగ్రెస్, సెక్యులర్ వామపక్ష పార్టీలను గెలిపించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుసేన్ అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీనివాసపురంలో పారుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరచడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కరువయ్యాయన్నారు. ఎమ్మెల్యేల జీతాలు పెంచిన ప్రభుత్వాలు ఉద్యోగులకు ఐఆర్‌లు మాత్రం ఇవ్వలేదన్నారు. ఈ మావేశంలో నాయకులు తంగెళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మినర్సింహ, మారూరి నర్సింహాచారి, శాఖమూరి శేషగిరిరావు, వెంగళరెడ్డి, నారాయణరెడ్డి, గోపరాజు, శశికళ, పూర్ణావతి, సంజీవరెడ్డి, వెంకటేశ్వర్లు, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## బిఆర్ఎస్‌లో చేరిన సింగిల్ విండో చైర్మన్

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 29 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ పల్లె నాగిరెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యేశానంపూడి సైదిరెడ్డి సమక్షంలో ఆదివారం వేపలసింగారంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన నాగిరెడ్డికి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సముచిత ప్రాధాన్యత ఇస్తామన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్య క్రమంలో రెక్కల శంభిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా


*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్‌కె.మన్సూర్ అలీ ఆదివారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మనూసర్ అలీ మాట్లాడుతూ జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమెమ్మెల్యే సైదిరెడ్డి ఆహ్వానం మేరకు 2018లో పార్టీలో చేరిన తనకు పార్టీలో ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు. ఎంపి, ఎమ్మెల్యే, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసినా పార్టీపరంగా తగిన గుర్తింపు లేకపోవడంతో ఆవేదనతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తన రాజీనామా లేఖను జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎంపి బడుగుల లింగయ్య యాదవ్‌కు, స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి పంపినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యం

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీతోనే కార్మికుల, పేదల సంక్షేమం సాధ్యమని ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇందిరాభవన్‌లో ఐఎన్‌టియుసి అనుబంధ వీధి వ్యాపారులు, చిరువ్యాపారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్, హుజూర్‌నగర్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, చిరువ్యాపారులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి నాయకులు జాన్‌సైదా, చప్పిడి సావిత్రి, గడ్డం వెంకటమ్మ, లలిత, సిరి అజయ్‌కుమార్, అబుదాబి, రఫీ, బుడిగె నాగమణి, సంజయ్, మహవీర్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లాలో అన్ని స్థానాల్లోను బిఆర్ఎస్ గెలుపు ఖాయం

## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

కొండమల్లేపల్లి 29 ప్రభాతవార్త

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్‌రెడ్డి స్వగృహంలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో మరోసారి సిఎం కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రానుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిచిందని దేశానికే ఆదర్శంగా సంక్షేమ పథకాలు మార్గదర్శకంగా మారాయని అన్నారు. 70 ఏళ్ల వయసులో తనకు పార్టీ మారాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తనపై కూడా కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాటిని ప్రజలు నమ్మవద్దన్నారు. తాను ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీ విజయం కోసమే పనిచేస్తానని కొన్ని కారణాల వల్ల కొంతమంది ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులు తనతో విడిపోవచ్చని అయినా వారి విజయాన్ని తాను కోరుకుంటున్నానని తెలిపారు. ఏ రాజకీయ పార్టీల్లోనైన విభేదాలు సహజమని పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తులు వారి తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు ఇతరులపై నింద మోపుతున్నారని అన్నారు. నాపై అపవాదులు అబండాలు వేస్తున్నారని దీనిని ఎవరు నమ్మద్దని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో కొంతమంది ముఖ్య నాయకులు తనతో కలిసి పనిచేసి ఇప్పుడు ఇష్టం లేక వాళ్ల సొంత నిర్ణయాలతో వేరే పార్టీలోకి వెళ్తున్నారు. ఎన్నికల ముందు కొంతమంది నాయకులు పార్టీలు మారడం సహజమని పోయిన వాళ్ల గురించి ఆలోచనలు వద్దని ఉన్న వాళ్లందరు కలిసికట్టుగా పనిచేసి దేవరకొండలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ముఖ్య నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటానని ఎవరు ఆందోళన పడొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతావత్ బిల్యానాయక్, జడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ, ఎంపిపిలు ప్రతాప్‌రెడ్డి, సునిత, జనార్ధన్‌రావు, లింగారెడ్డి, రవిందర్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, టివిఎన్.రెడ్డి, దస్రునాయక్, సర్వయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్, సుధీర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, వల్లపురెడ్డి, సురేష్, భగవంత్‌రావు, మోహన్‌కృష్ణ, కాశయ్య, సర్పంచ్‌లు లింగం యాదవ్, దీప్లా, బద్దునాయక్, సాయిరెడ్డి, వివిధ మండలాల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# గ్యారెంటీ స్కీములను ప్రజల్లోకి తీసుకెళదాం

తిరుమలగిరి,29అక్టోబర్,ప్రభాతవార్త:

ఎన్నికల వేళ కాంగ్రెస్‌పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 37 కుటుంబాలు పజ్జూరి నాగయ్య,పజ్జూరి ఆంజనేయులు, శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోచేరారు. పార్టీలో చేరిన అనుముల నాగయ్య, ఎర్రబెల్లి సైదులు,నాగయ్య,పాపయ్య, జానకిరాములు, నగేష్, కోటేష్, వెంకన్న, జానయ్య,తదితరులకు ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల సంక్షేమం సాధ్యమని,అందుకోరకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ భాస్కర్‌నాయక్, ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,అనుముల వెంకట్‌రెడ్డి,ఆలంపల్లి జానయ్య, కసిరెడ్డి నరేష్,చిలుముల శీను, పిబి శ్రీనివాస్,పిబి రవి, ఎస్‌కె హుస్సేన్,బాలకృష్ణ, సోమిరెడ్డి, పందు వలసాని సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను విధిగా పాటించాలి

తిరుమలగిరి,29అక్టోబర్,ప్రభాతవార్త:

2023 సాధారణ ఎన్నికలలో భాగంగా నవంబర్ 30న నిర్వహించే శాసన సభ ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన మార్గదర్శకాలను రాజకీయ పార్టీలు విధిగా పాటించాలని ఎస్ఐ కైకూరి వీర శేఖర్ అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ శాంతియుత ,స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికల నిర్వహణలో భాగంగా భారత ఎన్నికల కమీషన్ రూపొందించిన ఆదర్శ ప్రవర్తన నియమావళిని పోటీ చేసే అభ్యర్థులు, వారి ఏజెంట్లు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తుచ తప్పకుండా విధిగా పాటించి పోలీసులకు సహకరించాలన్నారు మైక్ పర్మిషన్, ప్రచార సమయాలు, ప్రభుత్వ ఆస్తులపై ఎలాంటి పోస్టర్లు,గోడ రాతలను నిషేధించడంతోపాటు ఎన్నికల విధుల్లో పాల్గొనే వివిధ కేటగిరీ అధికారులకు స్వచ్ఛందంగా సహకరించాలని అన్నారు. వాహన తనిఖీలలో భాగంగా అక్రమంగా మద్యం,డబ్బులు, విలువైన అనధికార వస్తువుల రవాణాపై పటిష్ట నిఘా ఉంటుందని , వాటి నియంత్రణకు చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎన్నికలకుముందే పలు నేరాల్లో నిందితులుగా ఉన్నవారిని రెవెన్యూ అధికారుల ఎదుట బైండోవర్ చేసినట్లు,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేదిలేదన్నారు. బెల్టు షాపులపై నిఘా ఉందని, వాటిలో మద్యం విక్రయించిన కఠిన చర్యలు తప్పవన్నారు.వాహన తనిఖీలో పట్టుబడిన నగదుకు సరైన ఆధారాలు చూపాలన్నారు. ముందస్తు అనుమతితో నిబంధనల మేరకే ర్యాలీలు, సమావేశాలు, సభలు నిర్వహించుకోవాలని,ప్రభుత్వ భవనాలు,ఆవరణలో,ప్రార్థనా మందిరాలలో రాజకీయ పార్టీ సమావేశాలు నిర్వహించరాదని, సామాజిక మాధ్యమాలపై నియంత్రణ నిఘా ఉన్నందున రాజకీయ పోస్టింగులు పెట్టకుండా అడ్మిన్లు జాగ్రత్త వహించాలన్నారు.



# పూర్వ విద్యార్థుల అ"పూర్వ" కలయిక

తిరుమలగిరి,29అక్టోబర్,ప్రభాతవార్త:

రెండున్నర దశాబ్దాల క్రితంనాటి జ్ఞాపకాలతో గత స్మృతులను నెమరువేసుకుంటూ పండుగ వాతావరణంలో పూర్వ విద్యార్థుల అ"పూర్వ" కలయికకు ఆదివారం పెద్దదేవులపల్లి ఉన్నత పాఠశాల వేదిక అయ్యింది. వివరాల్లోకి వెళితే మండలంలో పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98లో పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆద్యంతం ఆసక్తిగా ఆనందోత్సాహాల మధ్య నాటి గురు శిష్యుల అనుబంధాలను గుర్తు చేస్తూ నిర్వహించే వేడుకలకు పూర్వ విద్యార్థుల ఆహ్వానం సంఘం ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలలో స్థిరపడిన నాటి బాల్య మిత్రులు ఒక రోజు ముందుగానే స్వస్థలానికి చేరుకుని మధుర స్మృతుల వేడుకలలో పాల్గొన్నారు. తాము చిన్ననాడు చదువుకున్న పాఠశాలలో చిలిపి చేష్టలు,ఆటలను గుర్తు చేసుకుంటూ యూసుఫ్‌బాబా ,ఖాసీం, వీరస్వామి, నగేష్ యాదవ్, బాల నాయక్,అబ్బుత్, కవిత, జ్యోతి, గౌస్ వెంకట్‌రెడ్డి భారీ,రమేష్‌రెడ్డి, అజంబాబా గురువులను సత్కరించి , వారి యోగ క్షేమాలను తెలుసుకుని ,ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్న సంబరాలు అంబరాన్నంటాయి.



# గడప గడపకు పిల్లుట్ల రఘు భరోసా యాత్ర

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 29 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ, మాచవరం గ్రామాల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు ఆదివారం గడపగడప భరోసా యాత్రలో భాగంగా ప్రచారం నిర్వహించారు. గ్రామంలో రఘు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై 100 మంది ముదిరాజ్ కుటుంబాలు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు., కె.కొత్త నాయకుడిగా తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో తను చేసి నిరూపిస్తానని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను నమ్మవద్దన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని వైద్యం, విద్య, ఆర్థికంగా ప్రజలకు ఏ సమస్య వచ్చినా తీరుస్తానని, రైతన్నలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.




# ప్రతిపక్షాల ముందస్తు అరెస్టు

నాగారం 29 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో సిఎం కెసిఆర్ సమర శంఖారావం సభ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని కాంగ్రెస్, బిజెపి ప్రతిపక్ష నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకే ముందస్తు అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టయిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటభిక్షం, దశరథ, సాయికుమార్, నాగరాజు, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చిరంజీవి, బిజెపి నాయకులు సోమేష్, కొమురెల్లి, రమేష్, శేఖర్, యాకోబు, మహేష్, వెంకన్న తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకుల అరెస్టు

తిరుమలగిరి 29 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సమర శంఖారావం కెసిఆర్ సభ కోసం ముందస్తుగా కాంగ్రెస్ నాయకులను ఆదివారం ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు ధరావత్ జమీలాల్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, నాయిని కృష్ణ, సంజన్‌కుమార్, శ్రీనివాస్, బోడ వెంకటేష్, పేరాల నరేష్, యశ్వంత్, సాయి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కొండమల్లేపల్లి 29 ప్రభాతవార్త



కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి సలహా మేరకు కొలుముంతల్ పహాడ్ ఎంపిటిసి రమావత్ రాణి రాజునాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ కార్యాలయంలో కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, పిసిసి మాజీ సభ్యులు సిరాజ్‌ఖాన్, మాధవరెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సైదులు సమక్షంలో బాపూజీ నగర్, మంత్య తండా, హంఖ్య తండా, రాముని గుండ్ల తండాలకు చెందిన సుమారు 40 కుటుంబాలను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వెంకట్రాం, రమేష్, భాస్కర్ నాయక్, సంపంగి రవి, బక్కయ్య, లక్ష్మి, ఒర్సు అశోక్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

*చిట్యాలరూరల్, అక్టోబరు 29, ప్రభాతవార్త*



కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధర్మారెడ్డిపల్లి కాల్వపనులు పూర్తిచేయించి మండలానికి సాగునీటిని తీసుకొచ్చి మీ పాదాలు కడిగే బాధ్యత నాది.. రానున్న ఎన్నికల్లో చెయ్యిగుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. మండలంలోని వనిపాకలలో ఆదివారం ఎన్నికల ప్రచారం పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు.కోలాటం నృత్యాలతోపాటు, మహిళలు మంగళ హారతులు పట్టి, నుదుటిన తిలకందిద్ది ఆశీర్వదించారు. చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను ఓటు అభ్యర్థించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని చిట్యాల,రామన్నపేట మండలాల రైతుల చిరకాలవాంఛ ధర్మారెడ్డిపల్లి కాల్వల ద్వారా సాగునీటి కోసం ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్నారని, గడచిన నాలుగున్నరేళ్లలో ప్రస్తుత ఎమ్మెల్యే ధర్మారెడ్డి కాల్వగురించి పట్టించుకోలేదని విమర్శించారు.కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలుచేసి తీరుతామన్నారు.మహాలక్ష్మి మహిళలకు ప్రతినెలా రూ. 2,500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు సౌకర్యం, ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకంతో పాటు అదనంగా తులం బంగారం కానుకగా ఇవ్వనున్నామన్నారు. ఉచితంగా 200 యూనిట్ల వరకు కరెంటు బిల్లును ఇస్తామనన్నారు. చేయూత పథకం కింద రూ.4వేలు పెన్షన్ ఇస్తామని పేర్కొన్నారు. రైతుబంధు 15వేలు, రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. వరిధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటుగా బోనస్‌ను ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. విద్యార్థుల బలిదానాలు చూడలేక తెలంగాణను ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అందుకు బాధ్యతగా ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధికంగా మెజార్టీతో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. రాష్ట్రంలో ఈపథకాలు అన్ని అమలు కావాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని, అలా అయితేనే మనకు మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలను కార్యకర్తలు నాయకులందరూ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం చేపట్టాలని, మీరు ఓటు వేయడమేకాకుండా ఒక్కొక్కరు 10 మందితో ఓట్లను వేయించాలని కోరారు. గతంలో కాంగ్రెస్‌పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిపించిన ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలను తిడుతుండు, ఇక తననైతే బండబూతులే తిడుతుండని ఆరోపించారు. నెత్తికెక్కి ఏమి మాట్లాడుతున్నడో అర్థకాని పరిస్థితి నెలకొన్నదన్నారు. గెలిచాక నియోజకవర్గానికి ఏం చేసినవ్... ప్రజలకు ఏం చేస్తావ్.. రేపు మీపార్టీ ఏం చేస్తది... మీ ప్రభుత్వం ఏచేస్తదో... చెప్పుమంటే చెప్పడానికి చేతకావట్లేదు. ఎందుకంటే చెప్పడానికి చేయడానికి ఆయన చేసిందేమిలేదని ఎద్దేవాచేశారు. ఈపార్టీలో గెలిచి ఆపార్టీలోకి అమ్ముడు పోయిండు తప్ప ఆయన చేసినవి ఏమున్నాయని విమర్శించారు. నీవు ఏంచేస్తావో చెప్పకుండా జరుగుతున్న ప్రచారంలో



ఎవరి ప్రచారం వారిదే కానీ ప్రస్తుత ఎమ్మెల్యే తనను తిడితే ఓట్లు పడతాయా అని ప్రశ్నించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, గ్రామశాఖ అధ్యక్షుడు బద్ధుల లింగస్వామి,ఆవుల యాదయ్య, కొన్‌రెడ్డి ధర్మారెడ్డి,లెంకల విజయేందర్‌రెడ్డి, నర్రా మోహన్‌రెడ్డి, ఏళ్ల వెంకట్‌రెడ్డి, కట్టంగూరి మల్లేష్, కంబాలపెల్లి కొమురయ్య,బట్టు ఐలేష్, మాజీ ఉపసర్పంచ్ కొన్‌రెడ్డి మహిపాల్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, నాగంపల్లి కిషోర్,వలిగొండ సోమయ్య,ఆవుల సుందర్, గుడిసె యాదయ్య,మేడి కృష్ణయ్య, మేడి శ్రీను, మేడి ప్రదీప్,మేడి అశోక్ పాల్గొన్నారు.

## నేరేడుచర్ల వాసవి వనితా క్లబ్‌లకు అవార్డుల పంట

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త*

నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్‌లు అవార్డుల పంట పండించి ఉత్తమ క్లబ్, ఉత్తమ అధ్యక్షులు అవార్డులతో పాటు మరో ఆరు విభాగాల్లో అవార్డులు పొందిరీజియన్‌లో ప్రశంసలు పొందారు. మిర్యాలగూడ పట్టణంలోని ఎస్‌వి.గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ రాయపూడి భవాని అధ్యక్షతనఈనెల 28న రీకాన్ మహోత్సవం జరిగింది. గత 9నెలల్లో నేరేడుచర్ల వాసవి, వనితాక్లబ్‌లు విశేషరీతిలో అన్ని వర్గాల వారికి చేపట్టిన సేవా కార్య క్రమాలకు గాను 6 అవార్డులు లభించినట్లు వాసవి వనితాక్లబ్‌ల అధ్యక్షులు కొత్తా లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులు గజ్జల కోటేశ్వరరావు, పొలిశెట్టి సంధ్య, కోశాధికారులు యీగా భాగ్యలక్ష్మి, పొలిశెట్టి అశోక్‌లు ఆదివారం తెలిపారు. ఉత్తమఅధ్యక్షులు అవార్డు, బెస్ట్ స్క్రాప్‌బుక్ అవార్డు,బెస్ట్ ప్రెస్ కవరేజ్ అవార్డు, ఎర్లీ బర్డ్ అవార్డు, బెస్ట్ డ్రస్సింగ్ అవార్డు, రీజియన్‌లో అత్యధిక సేవా కార్యక్రమాల అవార్డులు లభించాయని తెలిపారు. నిరంతరం వెన్నంటి ఉండి ప్రోత్సహించిన డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ రాచకొండ విజయలక్ష్మి, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం



కోఆర్డినేటర్ గరిణె అరుణ, డిస్ట్రిక్ట్ ప్రో గ్రాం కోఆర్డినేటర్ కందిబండ వాసంతి, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాసరావులతోపాటు వాసవి వనితాక్లబ్ సభ్యులు, కార్యవర్గం, నేరేడుచర్ల ప్రెస్‌క్లబ్, దాతల సహాయ సహకారాలతో అవార్డులు లభించాయన్నారు. అవార్డులు దక్కడం పట్ల వాసవిక్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేశారు.

## 31న జరగనున్న సిఎం సభ ఏర్పాట్ల పరిశీలన

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 31న హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో జరగనున్న సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పరిశీలించారు. సిఎం పర్యటన సందర్భంగా హెలికాప్టర్‌లో దిగే ప్రదేశం, సభ నిర్వహించే ప్రదేశ ఏరాట్లను పరిశీలించారు. బారికేడ్లు ఏరాటు చేయాలని, ఏరాట్లు పనులు చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిట్టింగ్ ఎరేంజ్‌మెంట్ చేయాలన్నారు. సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు గులాబి దళం, ప్రజలు కొన్ని వేల సంఖ్యలో హాజరు కానున్న నేపథ్యంలో ఎవరికీ ఏ ఇబ్బంది కలగకుండా అని ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట స్థానిక బిఆర్ఎస్‌నాయకులు ఉన్నారు.

## ముల్లగూడెంలో కాంగ్రెస్ ఇంటింటి బొట్టు కార్యక్రమం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం ముల్లగూడెం గ్రామంలో ఆదివారం ఇంటింటికి బొట్టు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత ఉప్పలయ్య పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ సంబంధిత కరపత్రాల పంపిణీ చేశారు. ఇంటింటికి తిరుగుతూ చేయి గుర్తుకు ఓటు వేసి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేగంపేట వసంత భీమనపల్లి లావణ్య, వట్టిపల్లి ధనమ్మ, మాందాల ఊర్మిల, గొడుగు లక్ష్మి, గొడుగు చంద్రకళ, భీమనపల్లి అనిత, గొడుగు పద్మ, మాలి మధుసూదన్ రాజు, బేగంపేట ఆంజనేయులు, భీమనపల్లి కుమారస్వామి, రెడ్డబోయిన ప్రభాకర్, దండే బాలయ్య, గొడుగు యాదగిరి, మండల గ్రామ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## సమన్వయం పెంచిన మాదిగల అలైబలై

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

భూధాన్‌పోచంపల్లిలోని వినోభావే ఆశ్రమంలో మాదిగల అలాయి బలాయి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా కొమ్ము లక్ష్మన్ వ్యవహరించగా కన్వీనర్‌గా ఎర్వుల శ్రీనివాస్, కో.కన్వీనర్‌లుగా కొండమడుగు యల్లస్వామి పోతగళ్ళ శ్రీనివాస్, తప్పిట ఆంజనేయులు, కుక్క క్రిష్ణలుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ వ్యవస్థాపకులు కరగళ్ళ కుమార్, ఎర్రభిక్షపతి, కుక్క బాలయ్య, ఉగ్ర శంకర్, కుక్క కుమార్, ఎడ్ల లింగస్వామిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి యాదగిరి, చెక్క నర్సింహ, కొమ్ము జగన్, కొమ్ము ఊషయ్య, చెర్క నరేష్, బొడ్డ యాదయ్య, బోడ్డు కిషన్, జోగు బాలేందర్, కుక్క ధానయ్య, కొమ్ము పోషయ్య, కొండమడుగు మల్లేష్, కొండమడుగు భీమయ్య, మీసాల శ్రీనివాస్, కొమ్మురవి, పెద్దల సుధాకర్, పోతగళ్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## మోడీ సంక్షేమ పథకాలకు ఆకర్శితులౌతున్న ప్రజలు : గూడూరు

*బీబీనగర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త*

ప్రధాని మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్శితులౌతున్నారని ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం బిజెపిలో చేరగా, వారికి బిజెపి కండువాలను వేసి నారాయణరెడ్డి పార్టీలోకి ఆహ్వా నించారు. రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో కసగోని సత్యం, కృష్ణారెడ్డి, జహ ఒంగీర్, బాబు, శ్రీకాంత్ నాయక్, రాహుల్, శ్రీరామ్, జగదీష్ తదితరులున్నారు.

## 4 లక్షల మంది గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది : మంత్రి సత్యవతి రాథోడ్

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 29:**
25 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ 3 లక్షల మంది గిరిజనులకు పోడుభూములకు పట్టాలు ఇస్తే, 9 సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం 4 లక్షల పైచిలుకు గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్‌ది అని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. అదివారం నాగార్జునసాగర్ నియోజకవర్గ కేంద్రమైన హాలియాలో ప్రజా గిరిజన అశీర్వాద సభలో పాల్గొని మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీకి అతిగతి లేదని 100 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షులు కావడం అపార్టీ దౌర్భగ్యమని, కాంగ్రెస్ పార్టీకి దేశంలో గ్యారెంటీ లేదు, పార్టీ నాయకులు ఇచ్చే గ్యారెంటీలక ఏం గ్యారెంటీ ఉంటుందని విమర్శిం చారు. ఈనియెజకర్గ ప్రజలు చైతన్యవంతులై 2018, 2021లో జానారెడ్డిని ఓడించారని,, మరలా వారి కుమారుడు జైవీర్‌రెడ్డిని కూడా ఓడించడం తథ్యమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జానారెడ్డి పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఉండి నియోజకవర్గ ప్రజలకు కనీసం తాగ్గుటిని ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో 24 గంటల కరెంటు ఇస్తే గులాబీ కండువా కప్పుకొని ప్రచారం చేస్తానని శాసనసభలో మాట్లాడిన జానారెడ్డి ఇవాళ మాట తప్పిండు అని కానీ సీఎం కేసీఆర్ మాట తప్పకుండా కరెంటు ఇస్తున్నట్లు తెలిపారు. అదే విధంగ ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ చదువుకుంటే పేద ప్రజలు ప్రశ్నిస్తారిన జానారెడ్డి ఈప్రాంతంలో పేద విద్యార్థులు చదువుకోవడానికి ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేదన్నారు. గిరిజనుల కోసం కేసీఅర్ నెల్లికల్లు లిఫ్ట్ నిర్మాణం కోసం 700 కోట్ల రూపాయలు, బంజారా భవనం ఏర్పాటుకు స్థలం, 5 కోట్లు కేటాయించిన ఘనత కేసీఅర్‌ది అన్నారు. డి- 8,9 కెనాల్‌పై ఏర్పాటు చేసిన లిఫ్ట్‌ను ప్రారంభించకుండా, ట్రయల్ రన్ నిర్వహించకుండా అపేందుకు జానారెడ్డి విశ్వప్రయత్నం చేసినట్లు పేర్కొన్నారు. మరోసారి అవకాశం ఇస్తే మీ మధ్యనే ఉంటూ అభివృదిదని కొనసాగిస్తానని తెలిపారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ గెలుపు ఓటములను ప్రభావితం చేసే శక్తి ఈప్రాంత గిరిజనులకు ఉందన్నారు. గిరిజనులు ఎటువైపు ఉంటే గెలుపు అధికారం అవైపే ఉంటుందని, 2018 తర్వాత గిరిజనుల్లో చైతన్యం వచ్చిందని, ఈప్రాంత గిరిజనులంతా బీఅర్ఎస్ పార్టీకి అండగా నిలిచారన్నారు. వచ్చే ఎన్నికల్లో నోముల భగత్‌ను గలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. అంతకు ముందు రామాలయం నుంచి సభాస్థలి వరకు గిరిజనులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలోఎన్నికల ఇన్‌చార్జ్ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యానాయక్, రాష్ట్ర నాయకులు కడారి అంజయ్యయాదవ్, ఎస్టీ కార్పోరేషన్ మెంబర్ రాంబాబునాయక్, జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జెడ్‌పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు బాబురావునాయక్, వివేక్‌రావు, సాదం సంపత్‌కుమార్, ఏఐబీఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ బిక్ష్యనాయక్, రవినాయక్, గుంటుక వెంకట్‌రెడ్డి, ప్రసాద్‌నాయక్, జవ్వాజి వెంకటేశ్వర్లు, కర్ణ బ్రహ్మారెడ్డి, కూరాకుల అంతయ్య, యడవల్లి మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్, అల్లి పెద్దిరాజు, గిరిజనులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## మళ్లీ గెలిపిస్తే దళిత బంధు తుంగతుర్తి నియోజకవర్గం మొత్తం అమలు చేస్తా

**ధరణి కావాలంటే మళ్లీ గెలిపించండి**
**గోదావరి నీళ్లతో చెరువులు నింపాము**
**పింఛన్లను క్రమంగా పెంచుకుందాం**
**కిషోర్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలి**
**రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు**

**తిరుమలగిరి 29 ప్రభాతవార్త**
మళ్లీ గెలిపించి మూడవసారి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకోస్తే దళిత బంధు పథకం తుంగతుర్తి నియోజకవర్గం మొత్తం అమలు చేస్తానని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ సమర శంఖారావం సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణిని తీసేస్తాం అంటున్నారని ధరణిని తీసేస్తే రైతు బంధు, రైతులు ధాన్యం అమ్ముకున్న డబ్బులు రైతుల ఖాతాల్లో రావని అన్నారు. రైతు బంధు, భీమా కావాలంటే బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. తుంగతుర్తి ప్రాంతం కక్షలతో కారుణ్యాలతో ఎక్కడ చూసిన కమ్యూనిస్టు కాంగ్రెస్ పార్టీల కొట్లాటలతో స్థూపాలు వెలిశాయని ఇప్పుడు గోదావరి జలాలతో చెరువులు నిండి పచ్చని పొలాలతో కళకళలాడుతున్నాయని అన్నారు. పొలాలల్లో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి వచ్చి వ్యవసాయ కూలీలు నాట్లు వేసి పోతున్నారని తెలిపారు. రైతులకు ఇబ్బంది కలగకుండా పంట పెట్టుబడికి ఎకరానికి సంవత్సరానికి రైతు బంధు 10 వేలు ఇస్తున్నామని రైతు భీమా 5 లక్షలు అమలు చేస్తున్నామని ఈ పథకం దేశానికే తలమానికమని అన్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి తెలంగాణకు వచ్చి రోజుకు ఐదు గంటలు కరెంట్ ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నారని ఇక్కడ రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్నామనేది మరిచిపోయి మాట్లాడుతున్నారని అన్నారు. కెసిఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ వచ్చుడో కెసిఆర్ చచ్చుడో అని నినాదంతో బయలుదేరి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని చెప్పారు. తుంగతుర్తిలో 55 కోట్లతో నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రిని కిషోర్ పట్టుబట్టి తెచ్చుకున్నాడని తెలిపారు. మోత్కూరు మండలంలో బునాది గాని కాలువను భువనగిరి వద్ద ఏర్పాటు చేస్తున్న దేవాదుల ప్రాజెక్టు పనులతో అమలు చేస్తామని తిరుమలగిరి మండలంలోని కొన్ని గ్రామాల చెరువులు నింపడానికి దేవాదుల ప్రాజెక్టు నుండి నీరు అందిస్తామని చెప్పారు. ఆసరా పింఛన్లను రూ.3000 చేసుకోని విడతల వారీగా రూ.5000 పెంచుకుందామని చెప్పారు. 70 ఏళ్ల పాలించిన కాంగ్రెస్ వాళ్ల ఇప్పుడు చేస్తామంటున్నారు, అప్పుడు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాష్ట్రాన్ని ఆగం చేస్తారని చెప్పారు. తాము గిరిజన తండాలను గ్రామపంచాయతీలు చేశామని చేతివృత్తిదారులకు ఆర్థికసాయం అందిస్తూ అందరిని కడుపులో పెట్టుకున్నామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేసిన గాదరి కిషోర్‌కుమార్ జైలుకు కూడా వెళ్లాడని మూడవసారి ఆశీర్వదించి లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, జడ్పి చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగందర్‌రావు, ఆయిల్ ఫెడ్ చైర్మెన్ రామకృష్ణారెడ్డి, కానోజు శంకరమ్మ, చెరుకు సుధాకర్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, జడ్పిటిసి దూపటి అంజలి, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు తిరుమని యాదగిరి, శోభన్‌బాబు, నాగారం మండల అధ్యక్షులు ఉప్పలయ్య, వివిధ మండలాల బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.






## బుద్ధవనంలో ఘనంగా బుద్ధ ధాతువుల ప్రతిష్టాపన

**ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య**





**నాగార్జునసాగర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**
తెలంగాణ టూరిజం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనంలో పూజ్యా భిక్షువు డాక్టర్ అజాన్ విసియన్ నేతృత్వంలో బుద్ధుని పరమ పవిత్రమైన దాతువుల ప్రతిష్టాపన ఉత్సవంఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగిందని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. ముంబైకి చెందిన బాలీవుడ్ నటుడు గగన్ మాలిక్ ఫౌండేషన్ అధ్యక్షులు గగన్ మాలిక్, ఇండోనేషియాకు చెందిన బున్టారియా టిగ్రీస్, శీలా కోసన్, మిలియాన్ చంద్ర, యానిలిం ద్వారా సేకరించి బుద్ధుని మరియు 8 మంది అరహతుల దాతువులను ప్రత్యేకంగా అలంకరించిన పగోడాలో బుద్ధవనం ఎంట్రెన్స్ ప్లాజా వద్ద మల్లేపల్లి లక్ష్మయ్యకు అందించారు. మేళతాళాలతో కోలాటాలతో బౌద్ధ బిక్షువులు ముందుకు సాగగా ఊరేగింపుతో బుద్ధ దాతువులను మహాస్థూపం అంతర్భాగంలో మహాయాన బౌద్ధ సాంప్రదాయం ప్రకార దాతుపూజా బౌద్ధ ప్రార్థనలతో ఆనంద ఉత్సవాలతో ప్రతిష్టించడం జరిగిందని తెలిపారు. బుద్ధ దాతువు ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా బుద్ధునికి చెందిన ఆరు శారీరక దాతువులతో పాటు గౌతమ బుద్ధుని అనుచరులైన సారీ పుత్ర, మొగ్గలాన, శివాలీ, అనిరుద్ధ, బకుల, ఉపాలి, ఆనంద, మయన్మార్ చెందిన దగోన్ అనే అరహతుల దాతువులను కూడా నిక్షిప్తం చేయడం జరిగిందన్నారు. ఈ ప్రతిష్ట ఉత్సవంలో బాలీవుడ్ నటుడు జగన్ మాలిక్, ప్రభుత్వ అధనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజశేఖరటంద్రు, నల్లగొండ జిల్లా కలెక్టర్ కర్ణన్, మహాబోధి బుద్ధ విహార్‌కు చెందిన సంఘపాల బిక్కు, ఇండోనేషియా చెందిన డిప్రిబాయ్, ఎడిజహాన్, ఐరవెంటో హార్టంటూ, యూనిలం, మిలియానియా చంద్ర దన్ కాంగ్వా, జర్మనీకి చెందిన వాలంటీన్లే మైంపులే పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బుద్ధవనం విషయ నిపుణులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, కేకే రాజా, కొండా లక్ష్మికాంత్‌రెడ్డి, సబ్బతి విష్ణుమూర్తి, భారతీయ బౌద్ధ సంఘం అధ్యక్షులు పరందాములు, విజయవాడ బుద్ధ విహార్ కార్యదర్శి శుభాకార్, మేడసాని, బుద్ధవనం ఓఎస్‌డి సుదన్ రెడ్డి, శ్యాంసుందర్‌రావు, డిఈలు దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ నాజీజ్, రామ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఇంటింటికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

**పెన్‌పహాడ్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**
ప్రతి ఇంటింటికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చేరవేయాలని సర్పంచ్ ధరావత్ బిక్షం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని న్యూ బంజారా హిల్స్ తండా గ్రామంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రతి ఒక్కరికి మేలు చేసే విధంగా ఉందని ఆసరా పించన్ల పెంపు, సౌభాగ్య లక్ష్మీ, రైతుబీమా పెంపు పేదలకు వర్తింపు, రైతుబందును 16 వేలకు పెంపు, కేసీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా 15 లక్షల వరకు వైద్య సౌకర్యం లాంటి ప్రతి పథకాలు ప్రజా రజక పథకాలని వీటిని సద్వినియోగం చేసుకోవాలంటే అందరూ బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి మూడోసారి జగదీస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు హుస్సేన్, మల్సూర్ , రూప్ల, సక్రు, శ్రీనివాస్, కళ్యాణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

